# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

గురువారం 7, సెప్టెంబర్ 2023 | 16 పేజీలు




## అలరించిన చిన్ని కృష్ణులు

ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

కృష్ణుడు, గోపికల వేషధారణలతో ఆకట్టుకున్న చిన్నారులు

ఉట్టికొట్టిన యువకులు



వివరాలు లోపలి పేజీల్లో



# ఓపికి ఇక చెల్లు చీటి..

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** అవుట్ పేషెంట్ (ఓపి) చీటి ..వైద్యం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లేవారు ఇది తీసుకోవడం తప్పనిసరిగా ఉండేది. దశాబ్దాలుగా అమలవుతున్న ఈ విధానానికి ఇక కాలం చెల్లింది. దీని స్థానంలో ఆధునిక సాంకేతికతను అనుసంధానం చేసి కొత్తగా ఆన్‌లైన్ ఓపి విధానానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ శ్రీకారం చుట్టింది. ఈ విధానాన్ని రాష్ట్ర వైద్య విధానపరిషత్ ఆస్పత్రుల్లో అమలులోకి తెచ్చింది. ఇతర దవాఖానాలకు విస్తరించనుంది.

2 లో..




### ఆస్పత్రుల్లో సరికొత్త అవుట్ పేషెంట్ విధానం

### వైద్యశాఖ వినూత్న కార్యాచరణ


# ఆరెపల్లి మోహన్ దారెటు..?

2 లో..

### ఆరెపల్లి బిఆర్ఎస్ పార్టీ వీడనున్నారా..?

### టిక్కెట్ కేటాయించకపోవడంతో అసంతృప్తి

**కరీంనగర్ బ్యూరో ప్రభాతవార్త :** రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవంతో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎమ్మెసార్ ఫాలోవర్‌గా గుర్తింపు పొందిన నాయకుడు ఆయన. అంతేకాకుండా న్యాయవాదిగా కూడా కరీంనగర్ జిల్లాలో అందరికీ సుపరిచితులు. ప్రస్తుతం కరీంనగర్ జిల్లాలో ఆయన రాజకీయ భవిష్యత్ కార్యాచరణపై చర్చ కొనసాగుతోంది. మానకొండూరు సర్పంచ్ నుంచి ప్రారంభమైన ఆరెపల్లి మోహన్ రాజకీయ అరంగ్రేటం అంచెలంచెలుగా ఎదుగుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే వరకు కొనసాగింది.



# గల్ఫ్ ఏజెంట్ ఘరాన మోసం

2 లో..



### విజిట్ వీసాలతో ఎడారి దేశాలకు

### ఒక్కొక్కరి నుంచి రూ.లక్ష వసూలు

### గడువు ముగియటంతో దిక్కుతోచని స్థితిలో బాధితులు

### స్వస్థలాలకు తీసుకరావాలని బాధితులు ప్రభాత వార్తకు సమాచారం

**పెగడపల్లి - ప్రభాతవార్త :** గడువు ముగియటంతో దిక్కుతోచని స్థితిలో బాధితులను స్వస్థలాలకు తీసుకరావాలని బాధితులు ప్రభాత వార్తతో బుధవారం ఫోన్‌లో మాట్లాడారు. ఉపాధిలేక ఉన్న ఊరును, కన్నవారిని, భార్య బిడ్డలను వదిలిపెట్టి ఏడారిబాట పడుతున్నవారిని గల్ఫ్ ఏజెంట్లు మోసాలు అగాధంలోకి నెట్టేస్తున్నాయి.

# ధరణి దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి

2లో...

**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలోని ఏ మండలంలో కూడా ధరణిలో పెండింగ్ లేకుండా సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో ధరణి పెండింగ్‌పై అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ధరణి మాడ్యూల్ ద్వారా వచ్చే దరఖాస్తులను పరిశీలించి ఆ తరువాత చర్యలు తీసుకోవాలని, పెండింగ్ ఉన్నట్లయితే వాటిని సమీక్షించి సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు.



# ఆరెపల్లి మోహన్ దారెటు..?

మొదటి పేజీ తరువాయి..

గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడిగా, మానకొండూరు సర్పంచ్, జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యేగా ఆరెపల్లి మోహన్ పనిచేశారు. ఈ పదవులు అన్ని కూడా కాంగ్రెస్ పార్టీలో కొనసాగినప్పుడు చేశారు. ఆ కాలంలోనే ఉన్నత చదువులు చదివిన ఆయన ఎమ్మెల్యేగా చట్టసభలో ప్రాతినిధ్యం వహించాలన్న సంకల్పంతో ముందుకు సాగారు. ఈ క్రమంలోనే ఆయన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెస్సార్‌ను ఫాలో అయ్యారు. ఉన్నత చదువులు చదివిన ఆయన న్యాయవాదిగా కూడా పనిచేశారు. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో రాజకీయ అరంగేట్రం చేసినట్లు అనేక సార్లు ఆయన వివరించారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీతో ఉన్న అనుబంధం వీడి ఈ మధ్యకాలంలోనే బీఆర్ఎస్ పార్టీలో చేరారు. నాటి నుంచి నేటి వరకు పార్టీలో ఎటువంటి సముచిత స్థానం దక్కకపోవడం ఒకవైపు అయితే, మరోవైపు బీఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఇటీవలే ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల్లో తన పేరు ప్రకటించకపోవడంతో అసంతృప్తిలో ఉన్న మోహన్ పార్టీని వీడాలని చూస్తున్నట్లు బలమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. మోహన్ అభిమానులు అనుచరులు ఈ సారి ఎన్నికల్లో పోటీ చేయాలని ఒత్తిడి చేస్తుండటంతో, ఏ పార్టీలో చేరి పోటీ చేస్తే బాగుంటుందనే ఆలోచనలో ఆయన పడ్డట్లు స్పష్టం అవుతుంది. వేరే రాజకీయ పార్టీలో చేరి పోటీ చేస్తే మానకొండూరు నియోజకవర్గంలో ఉన్న పరిచయాలు, సానుకూలత ఏ విధంగా గెలుపు, ఓటములు నిర్ణయిస్తాయో అనే సమాలోచనలను, అనుచరులతో చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఏ పార్టీలో చేరితే గెలుపు అధికంగా ఉంటుందనే ఆలోచనలతోనే, ఆయన ప్రత్యన్మాయ పార్టీ వైపు మొగ్గు చూపే అవకాశం ఉన్నట్లు స్పష్టం అవుతోంది. అయితే మానకొండూరు నియోజకవర్గం నుండి జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ నుండి వేరే అభ్యర్థులు ఇప్పటికే అధిష్టానానికి, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వారికే ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని దరఖాస్తు చేసుకున్నారు. వారిని కాదని మోహన్ టికెట్ ఇచ్చే అవకాశాలు కనిపించకపోవడంతో ఆయన ఏ పార్టీ తరపున పోటీ చేస్తారనే అనే స్పష్టత రాలేదు. మోహన్ అనుచరులు, అభిమానుల కోరిక మేరకు ఇండిపెండెంట్‌గా అయినసరే పోటీ చేస్తారనే ప్రచారం మానకొండూరు నియోజకవర్గంలో కొనసాగుతోంది. వివిధ పార్టీల నేతలు, వారి పార్టీలో చేరాలని మోహన్‌తో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తుంది. బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతారా లేదా అనుచరుల ఒత్తిడి మేరకు ప్రత్యామ్నాయ పార్టీలో చేరి ఎన్నికల్లో పోటీ చేస్తారా అనే విషయంపై, మోహన్ సమాలోచనలు చేస్తున్నారు. ఈ విషయంపై స్పష్టత రావడానికి మరింత సమయం పడుతుందనే వాదనలు సైతం లేకపోలేదు. ఏది ఏమైనాప్పటికి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి, ఈ ఉత్కంఠకు ఆరెపల్లి మోహన్ త్వరలో తెరదించనున్నట్లు, ఆయన సన్నిహితులు చర్చించుకుంటున్నారు.

# ధరణిలో దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలి

మొదటి పేజీ తరువాయి..



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ధరణి మాడ్యూల్ ద్వారా వచ్చే దరఖాస్తులను పరిశీలించి ఆ తరువాత చర్యలు తీసుకోవాలని, పెండింగ్ ఉన్నట్లయితే వాటిని సమీక్షించి సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. ధరణి రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తులు వచ్చినప్పుడు మొదటగా ఫిజికల్ పొజిషన్‌లో ఎవరు ఉన్నారు. వారికి భూమిపై హక్కు ఏ విధంగా వచ్చింది. టైటిల్ పాస్ బుక్‌లను పరిశీలించాలని, రిజిస్ట్రేషన్ ద్వారా భూమిపై హక్కును కలిగి ఉన్నట్లయితే అతనికి భూమి అమ్మె వ్యక్తికి హక్కు ఏ విధంగా వచ్చిందనే విషయాలను పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఇంచార్జి ఆర్‌డిఓ పవన్, కలెక్టరేట్ ఏఓ సుధాకర్, సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

# గల్ఫ్ ఏజెంట్ ఘరానా మోసం

మొదటి పేజీ తరువాయి..

ఏజెంట్ల మోసలతో గల్ఫ్ దేశంలో పడరాని కష్టాలను ఎదుర్కొంటున్నారు. అనేక దశాబ్దాల క్రితం బతుకుదెరువు కోసం మొదలైన గల్ఫ్ ప్రయాణం నేటికి కొనసాగుతుంది. యువకులకు స్థానికంగా ఉపాధి కాన రాక గల్ఫ్ దేశాల బారిన పడుతున్నారు. నేరుగా వెళ్లటం తెలియక ఏజెంట్లను ఆశ్రయిస్తున్నారు. ఏజెంట్ల మాయ మాటలు నమ్మి అప్పు చేసి మోసపోతున్న సంఘటనలు ఇంకా జరుగుతునే ఉన్నాయి. గతంలో అనేక మంది ఏజెంట్లు వేలాది మందిని మోసం చేశారు. అమాయకులను మోసం చేసిన ఏజెంట్లు పరారీ అయ్యారు. కొందరి ఏజెంట్లపై కేసులు నమోదు చేసిన పోలీసులు అరెస్ట్ చేశారు. నకిలీ వీసాలతో ఇక్కడే నట్టేటముంచే ఏజెంట్లు కొందరైతే, విజిట్ వీసాలతో ఎడారి దేశం పంపి మోసం చేసే ఏజెంట్లు మరికొందరు. ఎన్ని కష్టాలైన భరించి డబ్బులు సంపాదించాలనే ఆశతో వెళితే ఏజెంట్ల మోసాలకు గురై ఆర్థిక కష్టాలలో కూరుకుపోతున్నారు. చేసిన అప్పుల తీర్చలేక ఆత్మహత్యలు చేసుకున్న అభాగ్యులు ఎందరో ఉన్నారు.

**మలేషియాలో చిక్కుకున్న 200 మంది తెలంగాణ వాసులు..:** ఏకంగా 200 మందికి పైగా విజిట్ వీసాలు ఇచ్చి అమాయకులను ఏజెంట్లు మోసం చేశారు. ఏజెంట్ మోసంతో మలేషియా దేశంలో అష్టకష్టాలు పడుతున్నారు. కనీసం స్వంత గూటికి చేరుకోడానికి వీలు లేకుండా అవస్థ హస్తం కోసం ఎదురు చూస్తున్నారు.

**ఒక్కొక్కరి దగ్గర రూ.80 వేయిల నుండి లక్ష వరకు తీసుకొని విజిట్ వీసాతో మోసం..:** ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన వ్యక్తుల నుండి రూ.80 వేయిల నుండి లక్ష వరకు దొరికినంత ఏజెంట్లు వసూలు చేశారు. గత ఎనిమిది నెలల క్రితం మలేషియా దేశానికి విజిటింగ్ వీసా మీద దేశాలకు పంపారు. అక్కడికి వెళ్లాక అక్కడి వ్యక్తులు వచ్చి అందరిని పనిలో పెడుతారని, జీతంతో పాటు వసతి కల్పిస్తారని నమ్మబలికారు.





మలేషియా దేశంలో అడుగు పెట్టాక తాము మోస పోయామని తెలుసుకొని కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు. అక్కడ పని చేసిన జీతాలు కూడ ఇవ్వక ఇబ్బంది పెడుతున్నామని బాధితులు ప్రభాత వార్తకు తెలిపారు.

**చేతులెత్తేసిన గల్ఫ్ ఏజెంట్లు..:** విజిట్ వీసాలతో మోసం చేసిన ఏజెంట్లను కలిసేందుకు బాధిత కుటుంబీకులు ఎంతగా ప్రయత్నం చేసినప్పటికి ఫలితం లేకుండా పోయింది. పోన్ చేస్తే ఎత్తటం లేదని బాధితులు వాపోతున్నారు. అప్పు చేసిన డబ్బులకు వడ్డీలు పెరుగుతున్నాయని ఏమిచేయాలో తెలియటం లేదని ఆందోళన చెందుతున్నారు.

**బాధితులను ఇంటికి తీసుకరావాలని ప్రభుత్వానికి వేడుకోలు..:** మలేషియాలో చిక్కుకున్న బాధితులను తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి మలేషియా ఉన్న ఇండియా ఎంబెస్సీ ద్వార బాధితులను ఇంటికి తీసుకరావాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

**స్వదేశానికి ప్రభుత్వం తీసుకెళ్లాలి..:** నీను మలేషియా వచ్చి ఎనిమిది నెలలువుతుంది, చేసిన పనికి జీతాలు ఇవ్వలేదు. తినడానికి తిండి లేదు, తల వాల్చుకోవాటినికి గదులు లేవు. తెలంగాణ ప్రభుత్వం స్పందించి స్వదేశానికి తీసుకెళ్లాలని ప్రాధేయపడుతున్నారు.

# దుర్శేడ్ గ్రామంలో ఇంటింటా జ్వర సర్వే



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త :** కరీంనగర్ రూరల్ మండలం ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు దుర్శేడ్ గ్రామ పీహెచ్‌సీ డా.శోభ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటా జర సర్వే నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీసి రక్త పరీక్షలు నిర్వహించారు. మొదటిరోజు సుమారు 160 ఇండ్లలో జ్వర సర్వే కొనసాగింది. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా నీటి నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటమ్మ, ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్‌రావు, డా.శోభ, హెల్త్ సూపర్‌వైజర్, శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సంజీవ్‌రెడ్డి, రాజు, కమల్, ఆశావర్కర్స్ అనిత, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# 'ఓపి'కి ఇక చెల్లు చీటి

మొదటి పేజీ తరువాయి

ఈ విధానంలో ప్రభుత్వ ఆస్పత్రిలో రోగి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఆధార్ అనుసంధానంతో వైద్య సేవలు అందిస్తున్నారు.

**ఇంతవరకు ఉన్న విధానం...**

సాధారణంగా చికిత్స కోసం ఎవరైనా ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చినపుడు ఓపి చీటి తీసుకోవలసి ఉంటుంది. అందులో చూపించిన మేరకు రోగి ఆరోగ్య సమస్య ఆధారంగా సంబంధిత విభాగాలలో వైద్య సేవలు అందుతాయి. ఇవన్నీ మాన్యువల్‌గానే జరుగుతాయి. రోగికి సంబంధించిన వివరాలు, ఆరోగ్య సమస్య, సిఫార్సు చేసిన వైద్యపరీక్షలు, తర్వాత రావాల్సిన సమయం , వైద్యం, ఆరోగ్య సమాచారం కాగితాల్లోనే ఉంటుంది. ఆస్పత్రికి వచ్చిన ప్రతిసారీ దీ న్ని తీసుకువస్తే దాని ఆధారంగా వైద్యం అందుతుంది. రికార్డు తీసుకురాకున్నా లేదా పోయినా మళ్లీ ఓపి తీసుకొని వైద్య సేవలు పొందాల్సి ఉంటుంది.

**కొత్త విధానంలో..**

మొదటిసారి ఆస్పత్రికి వైద్యానికి వచ్చిన వ్యక్తి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఒకసారి నమోదు చేసుకున్న తర్వాత రోగికి సంబంధించి ఒక సిఆర్ నెంబర్ జనరేట్ అవుతుంది. ఆ వ్యక్తి ఎపుడు ఆస్పత్రికి వచ్చినా ఈ నెంబర్ ద్వారా వైద్యసేవలు అందుతాయి. రోగికి సంబంధించిన వివరాలన్నీ ఆన్‌లైన్‌లో ఉంటాయి. ఆ వ్యక్తి తర్వాత ఆస్పత్రికి వస్తే ఆధార్ లేదా సిఆర్ నెంబర్ నమోదు చేస్తే రోగికి సంబంధించిన పూర్తి రికార్డ్ వైద్యులకు అందుబాటులోకి వస్తుంది. దీంతో ఆ వ్యక్తి గతంలో ఎలాంటి సమస్యతో వచ్చారు. ఎవరు చికిత్స చేశారు. ఎలాంటి చికిత్స అందించారు వంటి వివరాలు స్పష్టంగా తెలుస్తాయి. తదుపరి ఎలాంటి వైద్యం అందించాలనే అంశంలో వైద్యుడికి స్పష్టత వస్తుంది. వేరే ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లినా ఈ వివరాలన్నీ అందుబాటులో ఉండటం వల్ల చికిత్స సులువు అవుతుంది. రోగి వేలిముద్రతో కూడా వివరాలు అందుబాటులోకి వస్తున్నాయి. రెండవసారి ఆసుపత్రికి వచ్చినపుడు ఆధార్ సంఖ్య నమోదు చేసి ఆన్‌లైన్ ఓపి ఇస్తారు. ఈ-సుశ్రుత్ హాస్పటల్ మేనేజ్‌మెంట్ ఇన్‌ఫర్మేషన్ సిస్టంలో వైద్య రికార్డులు అన్నీ అనుసంధానమై ఉంటాయి. ఆస్పత్రుల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్‌ల ద్వారా ఓపి వివరాలు నమోదు చేస్తున్నారు.

**ప్రయోజనాలెన్నో..**

ఇక మాన్యువల్ రికార్డులతో పని ఉండదు. ఎవరైనా రెండవసారి ఆస్పత్రికి వచ్చినపుడు జావ్యం లేకుండా వైద్య సేవలు అందుతాయి. చికిత్స, వైద్యం, మందుల వివరాలను ఎపుడు కావాలన్నా పరిశీలించుకోవచ్చు. ఏ ప్రభుత్వ ఆస్పత్రిలోనైనా ఈ రికార్డు అందుబాటులో ఉంటుంది. ఒకసారివివరాలు నమోదు చేసుకుంటే ఇక ప్రతిసారీ నమోదు చేసుకోవలసిన అవసరం ఉండదు. ఈ-సుశ్రుత్ యాప్‌లో వివరాలు ఉంటటంతో వైద్యులు ఎలాంటి చికిత్స అందిస్తున్నారు అనేది ఆసుపత్రి సూపరిండెంట్, ఇతర ఉన్నత వైద్యులు పర్యవేక్షించేందుకు అవకాశం ఉంటుంది.

**రద్దీ తగ్గించడంపై దృష్టి సారించాం..**

రాష్ట్రంలోని జిల్లా ఆస్పత్రుల్లో ఆన్‌లైన్ ఓపి విధానం అమలు చేస్తున్నట్లు డిఎంహెచ్ఓ కొండల్‌రావు తెలిపారు. వైద్య విధానపరిషత్ పరిధిలో ఇతర ఆస్పత్రుల్లో కూడా ఈ సేవలు విస్తరిస్తున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్ రికార్డుతో సత్వరం మెరుగైన సేవలు అందించేందుకు మార్గం సుగమం అవుతుంది. మొదటి సారి నమోదు సమయంలో ఓపి వద్ద కొంత రద్దీగా ఉంటుంది. ఈ రద్దీని తగ్గించడంపై దృష్టి సారించాం అని వెల్లడించారు.

## పెరుగుతున్న లింగన్నపేట

# వాగు వరద ఉధృతి

### నిలిచిపోయిన రాకపోకలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** నాల్గు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు గంభీరావుపేట మండలం లింగన్నపేట లో లేవల్ బ్రిడ్జిపై వరద ఉధృతి గంట గంటకు పెరుగుతుంది. మండల పరిధిలోని నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు ఉప్పొంగి వరవళ్ల తొక్కడంతో తద్వారా వచ్చిన వరద నీటితో బ్రిడ్జి పొంగి ప్రవహిస్తుంది. మండల ప్రజలతో పాటు సిద్దిపేట-కామారెడ్డికి ప్రధాన రహదారియు ఉండి, వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో మండల కేంద్రానికి రాకపోకలు నిలిచిపోయాయి. అత్యవసర పరిస్థితిలో రావల్సిన వారు మల్లారెడ్డిపేట కోరుట్లపేట మీదుగా రావల్సిన పరిస్థితి నెలకొంది.



# ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**

జమ్మికుంట, ప్రభాత వార్త:



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు పరచకుండా కాలయాపన చేస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి ఆరోపించారు. బుధవారం జమ్మికుంట సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 1 నుండి ఏడు వరకు దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు అఖిలభారత కమిటీ పిలుపు మేరకు జిల్లాలో 6, 7 తేదిల్లో మండల కేంద్రాలలో ధర్నాలు, 8న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నిత్యావసర ధరలు పెరిగిపోయాయని, ఉద్యోగాలు లేక నిరుద్యోగ యువకులు ఆశగా ఎదురు చూస్తున్నారని, ఉపాధీ హామీ పథకానికి కేటాయింపులు కుదించడంతో కూలీల బతుకులు ఆగమవుతున్నాయన్నారు. కార్పొ రేట్లకు, పెట్టుబడిదారులకు లక్షల కోట్లు రూపాయల రాయితీలు ఇస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో 16 లక్షల మంది కౌలు రైతులకు 2011 చట్టం ప్రకారం రుణ అర్హత కార్డులు ఇచ్చి రుణమాఫీతో పాటు వడ్డీ కూడా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. పేదల పైన వేసిన పన్నుల భారాన్ని తగ్గించి కార్పొరేట్ సంస్థలపై ఆదాయ పన్నులు 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ఉపాధీ హామీ పనులకు కేటాయింపులను మూడు రెట్లు పెంచాలని, విద్యా, వైద్య సౌకర్యాలు ఉచితంగా కల్పించాలని, ఖాళీ ఉద్యోగాలు భర్తీ చేయాలని, పై డిమాండ్ల సాధన కొరకు జిల్లా వ్యాప్తంగా జరిగే నిరసన ఉద్యమాల్లో జిల్లా ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జోన్ కార్యదర్శి శీలం అశోక్, కమిటీ సభ్యులు కొప్పుల శంకర్, జక్కుల రమేష్ యాదవ్, దండిగిరి సతీష్, కన్నం సదానందం, నాయకులు రాజకుమారి, రావుల ఓదెలు, రాచపల్లి ఐలయ్య, మధునయ్య, బైరం సమ్మయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కెసిఆర్ పాలనలో ప్రతీ ఇంటికి సంక్షేమం

**- ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సిఎం కెసిఆర్ పాలనలో తెలంగాణలోని ప్రతీ ఇంటికి సంక్షేమం, ప్రతీ ముఖంలో ఆనందం నిండుతుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం యైటింక్లయిన్‌కాలనీ 19వ డివిజన్ పెద్దమ్మ తల్లి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సిఎం కెసిఆర్ నాయకత్వాన్ని మళ్లీ కోరుకుంటున్నారని అన్నారు. కెసిఆర్ పాలనలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లుతుందని అన్నారు. నియోజక వర్గంలోని ప్రజలందరికీ పెద్దమ్మ తల్లి ఆశీస్సులుండాలని, ప్రజలం దరూసుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నారు. రామగుండం నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్



కుమార్, కార్పొరేటర్లు తాళ్ల అమృతమ్మ రాజయ్య, సాగంటి శంకర్, నాయకులు విజయ చంద్రశేఖర్, ముద్దసాని సంధ్యారెడ్డి తదితరులున్నారు.

# ఖని ప్రెస్‌క్లబ్ అధ్యక్షున్ని పరామర్శించిన ప్రభుత్వ చీఫ్ విప్

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు మల్లవజ్జుల వంశీ, తెలంగాణ వికాస సమితి ఉపాధ్యక్షులు విజయానంద్ తల్లి అనసూయదేవి మృతి చెందగా, బుధవారం స్థానిక మార్కండేయకాలనీలో నివాసముంటున్న వారి ఇంటికి ప్రభుత్వ చీఫ్ విప్ బాల్క సుమన్, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వెళ్లి పరామర్శించారు. అనసూయదేవి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వారి వెంట రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, టిబిజికెఎస్ నాయకులు కెంగర్ల మల్లయ్య, నాయకులు కౌశిక హరి, కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్ ఉన్నారు.

# మద్ధతు తెలిపిన బిజెపి నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ స్వర్ణకారులను తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని చేస్తున్న నిరాహార దీక్ష బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆర్టీసీ చైర్మన్‌సోమారపు సత్యనారాయణ సూచనల మేరకు బిజెపి రామగుండం నియోజక వర్గ అసెంబ్లీ కన్వీనర్ పిడుగు క్రిష్ణ కలిసి పూలదండలు వేసి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ములుగురు వీరన్న, అందె రాజ్‌కుమార్, బాషబోయిన వాసు, బుంగ మహేష్, ధరణి సంజీవ్, సంపత్ పటేల్, దాసరి కిషోర్, నూనె శ్రీకాంత్, మామిడి వీరేశం తదితరులున్నారు.

# కార్మిక నాయకులకు డిమాండ్ల లేఖల అందజేత

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణిలో మైనింగ్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సింగరేణి గుర్తింపు యూనియన్, వేజ్‌బోర్డు కార్మిక సంఘాలకు చెందిన ఆర్జీ 2 డివిజన్ నాయకులకు సింగరేణి మైనింగ్ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఓసిపి 3 గని ఆవరణలో డిమాండ్స్ లేఖలను అందజేయడం జరిగింది. ఎంవిటిసిలో పదవీ విరమణ చేసిన ఉద్యోగులను శిక్షకులుగా నియమించడాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని, అనారోగ్యంతో విధులకు అనర్హలుగా పేర్కొన్న సిబ్బందిని అదే హోదాలో సర్ఫేస్ విభాగాల్లో నియమించాలని, భూపాలపల్లి కెటికె మూడవ గని ప్రమాదానికి బాధ్యులుగా పేర్కొంటూ మైనింగ్ సిబ్బందిపై తీసుకున్న క్రమశిక్షణ చర్యలను ఉపసంహరించుకోవాలని, అండర్ గ్రౌండ్ అన్‌ఫిట్ కాబడిన మైనింగ్ సిబ్బందికి సర్ఫేస్ విభాగాల్లో ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్, ఎఐటియుసి సిఐటియు, హెచ్ఎంఎస్, బిఎంఎస్, ఐఎన్‌టియుసి, సింగరేణి మైనింగ్ స్టాఫ్ నాయకులు ఐలి శ్రీనివాస్, జిగురు రవీందర్, ఉల్లి మొగిలి, దావు రమేష్, వడ్డెపల్లి కుమారస్వామి, సిహెచ్.ప్రసాద్, మాదాసి రామమూర్తి, అనిల్ కుమార్, బి.బాబు, ప్రసన్న కుమార్, సదన్న, శ్రీకాంత్, రాజేష్, మదన్మోహన్, మహేష్ తదితరులున్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల కేంద్రంలోని కాసర్ల గడ్డలో కాట్ల రాజయ్య తల్లి కాట్ల రాజమల్లమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా, ముత్తారం గ్రామ సర్పంచ్ తూటి రజిత రఫీ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని, మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో అనుము సమ్మయ్య, మల్యాల శంకర్, అమ్ము వెంకటస్వామి, జక్కుల రమేష్, మల్యాల బాలయ్య, చల్ల సదయ్య, పార్నంది శ్రీను, ఎడవేన కమలాకర్ తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## ఆత్మహత్య చేసుకున్న గీత కార్మికుడు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు గ్రామంలో బెజ్జారపు రమేష్ ఆర్థిక ఇబ్బందులతో బుధవారం ఉరి వేసుకుని బలవన్మరణం చెందాడు. పెద్దూర్ గ్రామంలో విషాదం నింపింది. గీత వృత్తి పై ఆధారపడి జీవనం సాగిస్తున్న రమేష్ కొంత కాలంఆ ఆర్థిక ఇబ్బందులతో భాదపడుతున్నట్లు తెలిపారు. వృత్తి పరమైన సమస్యలతో పాటు ఆర్థిక ఇబ్బందుల పాలయ్యాడని నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతినికి భార్య బాలమణి, ఇద్దరూ కూతుర్లు ఉన్నరని అన్నారు. పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్త చేస్తున్నారు.

# 18 ఏండ్లు నిండిన విద్యార్థులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

**- ఇల్లందకుంట తహాశీల్దార్ పి. రాణి**

జమ్మికుంట, ప్రభాత వార్త:




18 ఏండ్లు నిండిన విద్యార్థులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఇల్లందకుంట తహాశీల్దార్ పి. రాణి విద్యార్థులకు సూచించారు. జమ్మికుంట పట్టణంలోని చాణక్య డిగ్రీ అండ్ పిజీ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ ఓటరు నమోదు కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఇల్లందకుంట తహాశీల్దార్ పి. రాణి పాల్గొని మాట్లాడుతూ.... భారతదేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని ఆమె అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క విద్యార్థి ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ అడల్ట్ ఎడ్యుకేషన్ జిల్లా అధికారి ఎం. జయశంకర్, కళాశాల ప్రిన్సిపాల్ వి. వంశీకృష్ణ, కళాశాల డైరెక్టర్ సిహెచ్ శివ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సాయికృష్ణ, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన పర్వ రామస్వామి అనారోగ్యంతో బాధ పడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా, 22,500 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు అయ్యింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ అధ్యక్షులు అల్లం కుమారస్వామి ఆధ్వర్యంలో చెక్కును బుధవారం లబ్ధిదారునికి అందజేశారు. కార్యక్రమంలో ఖమ్మంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బగ్గని మొగిలి, గ్రామ యువజన శాఖ అధ్యక్షులు పందుల రాజ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలిపాక శంకర్, బగ్గని శ్రీను, ఇటుకల రమేష్, పర్వ ఓదెలు, సాయిలు, వెలుపుల సూరయ్య, రమేష్, జాగిరి సమ్మయ్య, అక్కపాక సతీష్, మార్త స్వామి, పన్నాల సురేష్, మేకల సతీష్, పెద్ది సమ్మయ్య, క్రరె సాంబయ్య, అక్కపాక సమ్మయ్య, దొమ్మటి రాజేందర్, బర్ల రఘుపతి, గోనుకుల సది, చొప్పరి సురేష్ తదితరులున్నారు.

# క్రమబద్దీకరణతోనే ఎస్ఎస్ఏ ఉద్యోగులకు న్యాయం

**-ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



క్రమబద్దీకరణతోనే ఎస్ఎస్ఏ ఉద్యోగులకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో నిరాహార దీక్ష చేస్తున్న సర్వ శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి సందర్శించి, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో విద్యార్థులు, నిరుద్యోగులతో పాటు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, ఉద్యోగులు, అన్నివర్గాల ప్రజలు ఉద్యమించారు. రాష్ట్రం ఏర్పడితే ఉన్న ఉద్యోగాలతో పాటు మరిన్ని ఉద్యోగాలు వస్తాయని ఆశిస్తే నిరాశే ఎదురైందని రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడుస్తున్న సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు. విద్యా వ్యవస్థతో సమాజం అభివృద్ధి అవుతుందని, ఆంగ్లంలో ఉచిత నిర్బంధ విద్యాభోదన కల్పిస్తామని చెప్పారు. స్థానికత ఆధారంగా సాగిన తెలంగాణ ఉద్యమం రాష్ట్రం ఏర్పడిన తర్వాత స్థానికత ప్రశ్నార్థకంగా మారింది. ప్రైవేట్ విశ్వ విద్యాలయాల్లో సామాజిక న్యాయం, రిజర్వేషన్లు కరువు. ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం ప్రధానం. చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితం గడుపుతున్నారు. మహిళా ఉద్యోగికి కల్పించిన ప్రసూతి సౌకర్యం కూడా ఆడబిడ్డల అందరికీ ప్రసూతికి ఆరు నెలలు సెలవులు కల్పించాలి. వేత భత్య సవరణ పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా పిఆర్సీ ఇవ్వాలి. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి. ఉమ్మడి రాష్ట్రంలో 1.60 కోట్లు బడ్జెట్ ఐదింతలు పెరిగినా వేతనాలు మాత్రం ఆ స్థాయిలో పెరగడం లేదని అన్నారు. రాష్ట్రం ఏర్పాటు నేడు రూ.65 వేల కోట్లు ఉన్న బడ్జెట్ ఐదింతలు బడ్జెట్ పెరిగింది. ఉద్యోగుల వేతనాలు ఐదింతలు ఇవ్వాలని అన్నారు. సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్టు, ఉద్యోగులు ప్రాథమిక స్థాయి పాఠశాలలో మౌలిక వసతులు కల్పన ప్రధాన యాత్ర పోషిస్తున్నారు. క్షేత్రస్థాయిలో అన్ని నివేదికలు రూపొందించి, అడుగడుగునా విద్యావ్యవస్థకు అండగా ఉంటున్నాం. ఎన్నికల షెడ్యూల్‌కు ముందే కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు చెల్లించాలని, ప్రభుత్వానికి లేఖ రాస్తానని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ సభ్యులు బండ శంకర్, రఘువీర్ ఉన్నారు.

## శ్రీమురళీకృష్ణాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీమురళి కృష్ణాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. మహిళలు పెద్ద ఎత్తున్న ఆలయానికి వచ్చి స్వామివారికి 108ప్రసాదాలు నైవేద్యంగా అందజేశారు. భజన మండలి సభ్యులు స్వామి భజన కీర్తనలు ఆలపించారు. ఈ వేడుకల్లో కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్‌లో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. అనంతరం చిన్నారులపై ఉట్టి కొట్టే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయితీ నిర్మాణానికి భూమిపూజ

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని భూషణ్‌రావుపేట్ గ్రామంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి నానమ్మ జ్ఞాపకార్థం గ్రామ పంచాయితీ నిర్మాణం కోసం 4గుంటల భూమిని కేటాయించగా, అట్టి భూమిలో ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు ఆదేశాల మేరకు గ్రామ పంచాయితీ నిర్మాణం కోసం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన గ్రామ పంచాయితీ నిర్మాణం కోసం ఈజీఎస్ కింద రూ. 20లక్షలు, ఎమ్మెల్యే నిధులు రూ. 10లక్షలు మంజూరీ కాగా ఇట్టి నిధులతో గ్రామ పంచాయితీ భవన నిర్మాణం చేపట్టనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూన సులోచన శ్రీనివాస్, జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతిగణేష్, మార్కెట్ కమిటీ చైర్మెన్ గుండారపు సౌజన్యగంగాధర్, వైస్ ఎంపీపీ కిరణ్‌రావు, ఎంపీటీసీ కొండ ఆంజనేయులు, కోఆప్షన్ సభ్యులు ఎండి. రఫీ, ఉప సర్పంచ్ పల్లె సరితాగంగాధర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ వర్ధినేని నాగేశ్వర్‌రావు, సర్పంచ్‌లు సరితారవీందర్, గజ్జెల స్వామి, జవిడి ప్రతాప్, నాయకులుమహేందర్, రాజేశ్వర్, ఫాతిమా, కళావతి, అంజయ్య, వేణుగోపాల్, గంగారెడ్డి, శ్రీనివాస్, శంకర్, జనార్ధన్, అధికారుల, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## మధుయాష్కీగౌడ్‌పై దుష్ప్రచారం చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్, మాజీ మధుయాష్కీగౌడ్‌పై దుష్ప్రచారాలు చేస్తే తీవ్ర పరిణామాలుంటాయని జగిత్యాల జిల్లా బీసీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్‌గౌడ్ అన్నారు. ఎల్‌బి. నగర్ టికెట్టు దరఖాస్తు చేసుకోవడం వల్ల కొందరు అగ్రకులాలకు చెందిన నాయకులు బడుగు, బలహీన వర్గాల నాయకుడు మదుయాష్కీపై అసత్య ప్రచారాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో పార్లమెంట్ లోపల, బయట తెలంగాణ సమాజంలో అనేక పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకపాత్ర వహించాడన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త




కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బస్టాంట్ అవుట్‌గేట్ డాక్టర్ అంబేడ్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యావసర సరుకులు, ఉపాధి, ఉద్యోగం, విద్య, వైద్యం, మహిళా, యువత తదితర రంగాల్లో పనిచేస్తున్న యావత్, ప్రజానీక సమస్యలు పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అధిక ధరలు, నిరుద్యోగం ఉపాధి కుదింపునకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తిరుపతినాయక్, కార్యదర్శి పోచన్న, నాయకులు నాగరాజు, రమేష్, శంకర్, రజియాసుల్తానా, పవిత్రా, సల్మా తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండల కేంద్రంలో పర్యటించిన టిడిపి పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మానుక ప్రవీణ్‌కుమార్ మల్లాపూర్ తహసీల్దార్ వీర్‌సింగ్ నాయక్‌కు పలు సమస్యలతో కూడిన వినతి పత్రంను బుధవారం అందజేశారు. ఈ మేరకు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఆకాల వర్షాలతో తెగిన చెరువు కట్టలను, రోడ్డులను పునరుద్దరించాలని నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేసి అదుకోవాలని తెలిపారు. తెలంగాణ రాష్టం ఏర్పడి 9సం.లు గడుస్తున్న ఇప్పటికి లబ్దిదారులకు రేషన్ కార్డులు మంజూరు కాకపోవడం చాలా బాధకరమైన విషయమని వెంటనే తెల్లరేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. దళితులకు 3 ఎకరాల భూమి డిమాండ్లతో కూడిన వినతి పత్రంను తహసీల్దార్‌కు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సాదుల్ల, కాకర మధవరెడ్డి, నిమ్మల రాములు, చిప్ప రాజశేఖర్, ఎండి రఫీయోద్దిన్, సాహెబ్, గాజుల్లి రాజగణేష్, తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త





కోరుట్ల పట్టణంలో పలు చోట్ల శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు శ్రీకృష్ణుడు, గోపికల వేశాధారణ వేసి ఉట్టి కొట్టారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీకృష్ణాలయంతో పాటూ పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ స్థానిక లిటిల్ ఫ్లవర్ హైస్కూల్, లిటిల్ జీనియస్ హైస్కూల్, అసెంషన్ స్కూల్, శ్రీగౌతమ్ హైస్కూల్, విశ్వశాంతి హైస్కూల్‌లలో కృష్ణాష్టమి వేడుకలు చేపట్టారు. భారతదేశ సంస్కృతీ సాంప్రదాయాలు చాలా గొప్పవని, సాంప్రదాయ పండుగలో శ్రీకృష్ణాష్టమి పండుగ కూడా మరొకటన్నారు. పిల్లలందరికీ భారతీయ సంస్కృతీ, సాంప్రదాయాలను అలవర్చులన్నారు. ఈ కార్యక్రమాల్లో పాఠశాల నిర్వాహకులు తుమ్మనపల్లి సత్యనారాయణ, సిరికొండ గంగాధర్, తుమ్మనపల్లి మనోజ్‌కుమార్, బండి మహదేవ్, సోస్బిఆంటోనీ, ఎంఏ. గఫార్, కిజర్, అప్రోస్, గోపి మారసి, క్రిస్టినా, బ్రహ్మన్నగారి శంకర్‌శర్మ, చీటి సత్యంరావులతో పాటూ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్, పోలీసు శాఖ ఆద్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ ఎస్సై ఆరిఫోద్దీన్ మాట్లాడుతూ సైబర్ నేరాలు జరిగినపుడు 1930నంబర్‌కు డయల్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. విద్యార్థులు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈవ్‌టీచింగ్‌కు పాల్పడితే 100ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే స్వతరమే పరిష్కరించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జిందం రాజేష్, ఎన్ఎస్ఎస్ పీఓ ఎం. గంగప్రసాద్, శ్రీనివాస్, నటరాజన్, సంతోష్, సారా నిషాంత్, మొజీద్దీన్, ఫాతిమా, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ. 8లక్షల సీయంఆర్ఎఫ్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కుమార్‌లు అంజదేశారు. అనంతరం పద్మశాలీ సంఘ అభివృద్ధికి రూ. 80లక్షల నిధుల ప్రొసిడింగ్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అన్నం అనీల్, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యరాజేష్, ఎంపీపీ తోట నారాయణ, మున్సిపల్ చైర్మెన్ గడ్డమీది పవన్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ సమస్యలు పరిష్కరించాలి

**-ప్రధానమంత్రి,ముఖ్యమంత్రులకు పోస్టుకార్డుల ఉద్యమం**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : దేశ ప్రధానమంత్రి మోడీజీ,తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావులు సీనియర్ సిటిజన్స్ కోరుతున్న సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర అధ్యక్షులు నర్సింహారావు పిలుపు మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లా,డివిజన్ల,మండల పట్టణ ప్రతినిధులు బుధవారం ప్రధాన పోస్టు ఆఫీస్‌కు వెళ్లి అక్కడి పోస్టు డబ్బాలో వినతుల పోస్టు కార్డులు చేశారు.ఈ సందర్భంగా హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు,పోషణ,సంక్షేమ రక్షణ చట్టం 2019 సవరణ బిల్లును,పార్లమెంట్లో ప్రవేశపెట్టిన ఆమోదించ చేయాలని,రైల్వే టికెట్స్‌లో సీనియర్ సిటిజన్స్‌కు గతంలో ఇచ్చిన రాయితీలు పునరుద్ధరించాలని,పెన్షనర్లను ఆదాయం పన్ను నుంచి మినహాయించాలని ప్రధాన మంత్రికి పంపిన పోస్ట్‌కార్డులో కోరారు. వయోవృద్ధుల చట్టాన్ని పకడ్బందీగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే అమలు చేస్తున్న దేశంలో ఒకే ఒక్క ముఖ్యమంత్రి కెసిఆర్. రాష్ట్రంలో సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేక శాఖ ప్రభుత్వా శాఖ ఏర్పాటు చేయాలని అలాగే ఆర్టీసి బస్సులో 50 శాతం ప్రయాణ రాయితీ సీనియర్ సిటిజన్స్‌కు కల్పించాలని, హైదరాబాద్‌లో సీనియర్ సిటిజన్ భవనాన్ని ప్రభుత్వం తరపున నిర్మించాలని, ప్రభుత్వ, ప్రభుత్వ గ్రాంట్ పొందుతున్న అన్ని ఆసుపత్రులలో సీనియర్ సిటిజెన్లకు ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించాలని,అన్ని జిల్లాలోని మున్సిపాలిటీలలో, గ్రామ పంచాయతీలలో డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ పోస్టుకార్డులు



ప్రధానమంత్రికి,ముఖ్యమంత్రికి పంపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్,జిల్లా కార్యదర్శి మనాల కిషన్,జిల్లా డివిజన్ మండల పట్టణ ప్రతినిధులు నారాయణ,దేవేంద్రరావు,యంసాని సత్యనారాయణ,ఎక్బాల్,సయ్యద్ యూసుఫ్,యాఖూబ్ హుస్సేన్,ప్రేంసాగర్,భీమయ్య,ప్రకాష్,పబ్బ శివానందం,ఒజ్జెల బుచ్చిరెడ్డి,సౌడాల కమలాకర్, బొబ్బటి కరుణ,సమానం త్యాగరావ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## అంగన్వాడీ కేంద్రాలలో కృష్ణాష్టమి వేడుకలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని తిర్మలాపూర్,ఆత్మకూర్ అంగన్వాడీ కేంద్రాలలో గోకులాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిల్లలు గోపిక,కృష్ణుడు వేషధారణలు చేయడం జరిగింది.పిల్లలు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.పోషణ మాస ఉత్సవంలో అంగన్వాడీ టీచర్స్ గృహాలను సందర్శించి తల్లిపాల ప్రాముఖ్యత,రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగిస్తూ పిల్లలకు అనుబంధాహారం ఇవ్వవలెనని,మన ఇంటిలో తయారు చేసిన ఆహార పదార్థాలు తినిపించవలెనని దానితో పాటుగా తల్లిపాలు కొనసాగించవలెనని తల్లులకు గృహ సందర్శన ద్వారా అవగాహన కలిగించారు.

## కొడిమ్యాల టీచర్‌కు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

కొడిమ్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులుగా విధుల నిర్వహిస్తూ, ఎఫ్ఎసిహెచ్ఎంగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న నాంపెల్లి మల్లేశంకు జిల్లా స్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయులు పురస్కారాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్,కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు,జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత,జిల్లా విద్యాశాఖ అధికారి జగన్మోహన్‌రెడ్డి,పొన్నాల గార్డెన్ యందు జరిగిన జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అందజేశారు.జిల్లా స్థాయి ఉత్తమ హెచ్ఎం అవార్డు అందుకున్న సందర్భంగా నాంపెల్లి మల్లేశం పాఠశాల సిబ్బంది,గ్రామస్తులు,మిత్రులు కాంప్లెక్స్ ఉపాధ్యాయులతో పాటు సమస్త ఉపాధ్యాయులందరూ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ తాను అందుకున్న పురస్కారం పాఠశాలలోని ఎస్ఎంసి చైర్మన్,ఉపాధ్యాయుల అందరి,విద్యార్థులందరి సమిష్టి కృషి అని చెప్పారు.అంతే కాకుండా తనలో ఎంతో ఆత్మస్థైర్యాన్ని పెంచిందన్నారు. భవిష్యత్తులో భావి భారత పౌరులైన విద్యార్థులందరికీ మరింత కృషి,పట్టుదలతో సేవ చేసేందుకు బాధ్యత పెరిగిందన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం


జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని అర్బన్-2 సెక్టార్‌లోని వంజరి వాడ 1 అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణమాసం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపివో వీరలక్ష్మి మాట్లాడుతూ గర్భిణీగా ఉన్నప్పుడు నుంచే పోషకాహారం తీసుకోవాలని తద్వారా పుట్టబోయే బిడ్డకు ఆరోగ్యకరమైన జీవితాన్ని ప్రసాదించిన వారవుతారని అన్నారు.పౌష్టికాహారం ప్రాముఖ్యతను ముద్రుపాల వలన కలిగే లాభాలను వివరించడంతో పాటుగా,ప్రతి ఇంటిలో అందరూ న్యూట్రిగార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని ఆకుకూరలు,కూరగాయలు సీజనల్ ఫ్రూట్స్ తినాలని,తల్లులు పిల్లల పోషణ స్థితి గురించి తెలుసుకోవాలని వివరించడం జరిగింది.ఒక మహిళా గర్భం దాల్చినప్పటి నుంచి పుట్టిన బిడ్డకు రెండు సంవత్సరాల నిండే వరకు కూడా చాలా కీలకమైన దశ అని,ఈ దశలోనే ఎక్కువగా మానసిక,శారీరక అభివృద్ధి జరుగుతుందని జీవితంలో మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతను చెప్పడం జరిగింది.అదే విధంగా గర్భిణీ,బాలింతలు,తల్లులచే పోషణమాసం ప్రతిజ్ఞ చేపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ ఎల్.రాణి,అంగన్వాడీ టీచర్లు జ్యోతి,పవిత్ర,తల్లులు పాల్గొన్నారు.

## జ్యోతి స్కూల్‌లో ముందస్తుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని జ్యోతి బిల్డింగ్ బ్లాక్స్ ప్లే స్కూల్‌లో ముందస్తుగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు వేసిన గోపిక,చిన్ని కృష్ణుని వేషధారణలు అమితంగా ఆకట్టుకున్నాయి.బృందావనంలో చిన్ని కృష్ణునికి వెన్న తినిపించే సన్నివేశాలు,శ్రీకృష్ణ లీలల పైన గోపిక,చిన్ని కృష్ణుని వేషధారణలు విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశాయి.శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అధిక సంఖ్యలో హాజరు అయిన తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాని అభినందించి,హర్షం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యల హరి చరణ్‌రావు,శ్రీధర్‌రావు,మౌనిక రావు,అజిత ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



దశావతారాలలో శ్రీకృష్ణుడు ఒకటని,యావత్తు జగత్తుకు ధర్మ రక్షకుడిగా శ్రీకృష్ణుడిని వ్యవహరిస్తున్నారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు.బుధవారం స్థానిక శివవీధిలోని అల్ఫోర్స్ ఈటెక్నో స్కూల్లో అల్ఫోర్స్ చిట్టి కన్నయ్య పేరుతో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరై వేదమంత్రాల మధ్య జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీకృష్ణుని చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ శ్రీకృష్ణాష్టమి చాలా విశిష్టత కలిగిన,చరిత్ర కలిగిందని,తల్లి ప్రేమకు నిర్వచనంగా ప్రేమ ఆప్యాయతలకు ప్రతిబింబమని చెప్పారు.శ్రీకృష్ణుని చేష్టలు చాలా ఆలోచింపచేసే విధంగా ఉంటాయని ఆనందాన్ని వెద జల్లుతాయని అన్నారు.వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి మీరా ముకుంద రాదే రాదే లోనరాధ కృష్ణ ముత్యాలు ప్రత్యేకంగా వెన్నదొంగ కృష్ణుడు వచ్చాడే మా వైపు నాటిక చాలా అత్యంత ఆకట్టుకోవడమే కాకుండా విద్యార్థులు ఆలపించే విద్యార్థులందరూ సాంప్రదాయ శ్రీకృష్ణుని వేషధారణలో దాదాపు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నల్ల వెంకటేశ్వర్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



బిసి సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మెట్‌పల్లికి చెందిన నల్ల వెంకటేశ్వర్‌ను నియ మిస్తూ జిల్లా అధ్యక్షులు బ్రహ్మాండబేరి నరేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం మీడియాకు విడు దల చేసిన ప్రకటనలో బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజాల శ్రీనివాస్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్, ఆదేశాల మేరకు ఈ నియామకాన్ని చేపట్టినట్లు నరేష్ పేర్కొన్నారు.తక్షణమే ఈ నియామకం అమల్లోకి వస్తుందని బిసిల సమస్యలపై నిరంతర కృషి చేయాలని నరేష్ సూచించారు.తన నియామకానికి కృషి చేసిన అధ్యక్షులు జాజాల శ్రీనివాస్,ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ప్రకాష్,జిల్లా అధ్యక్షులు నరేష్‌తో పాటు ప్రత్యక్షంగా,పరోక్షంగా కృషి చేసిన ప్రతి ఒక్కరికి వెంకటేశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు.వెంకటేశ్వర్ నియామకానికి రాష్ట్ర కార్యదర్శి గాజుల నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి భూమి రమణ,మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు గంగ జలజ,ముఖేష్‌ఖన్నా,రాము,వరద సాయి,మనోహర్, వరుణ్,రాజశేఖర్,శ్రీనివాస్,పద్మ,విజయలక్ష్మిలు హర్షం వ్యక్తం చేశారు.

## విజ్‌డమ్,విద్యాభారతి విద్యాసంస్థల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండల కేంద్రంలోని విజ్‌డమ్,విద్యా భారతి విద్యా సంస్థల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను చిన్నారులు గోపిక,శ్రీకృష్ణ వేషధారణలతో పాఠశాలకు విచ్చేసి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి తదనంతరం విద్యార్థులచే ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం దీకొండ అశోక్,ఇక్బాల్ ఖాన్,వార్డు సభ్యులు దీకొండ చంద్రశేఖర్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణారావు సమక్షంలో బుధవారం ఇదులపూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, బాల్తాసాధానందం(మాజీ ఉపసర్పంచ్),అల్లం కుమార్(ఆదర్శ రైతు),పోనీకల (బిఆర్ఎస్ యూత్ వైస్ ప్రెసిడెంట్),(మాజీ వార్డ్ సభ్యులు అంబల కుమార్,చొప్పరి మల్లేష్),బండారి కుమార్, మామిడి గణపతి,అంబల సతీష్, బంధరపు సంతోష్,బంధరపు రమేష్,నూనె సురేష్,కంది రాము,కంది లక్ష్మణ్,గుడేపు తిరుపతిరెడ్డి,పోనికల రాకేష్,కోట రమేష్,చింతం శ్రీనివాస్,పెట్టం సాదా నందం,కోలుగురి సుధాకర్,రానవేన అనిల్ కుమార్,అరుకటి రవికుమార్,జక్కుల సురేష్, ఈరవేన క్రాంతి, ఆవుసోదా రాజేష్,పోగుల కను కయ్య,కట్ల అనిల్, మాలల హరీష్,కూతురు సన్నీ,కర్న శ్రీనివాస్‌రెడ్డి, కూతురు అభిలాష్ లకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజయరమణరావు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో కాల్వశ్రీరాంపూర్ మాజీ ఎంపిపి గోపగాని సారయ్యగౌడ్,మండల అధ్యక్షులు, గజావేన సదయ్యయాదవ్,ఎదులపురం ఉప సర్పంచ్ దేవేందర్,యూత్ కాంగ్రెస్ నాయ కులు హరీష్ సాధన్న, మోహన్‌రెడ్డి, మొగిలి,నరేందర్, సది,సర్పంచ్‌లు,మాజీ సర్పంచ్‌లు,మాజీ ఎంపి టిసిలు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండల కేంద్రంలో బుధవారం రోజున న్యూ బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు,గోపికలు మధ్య శ్రీ కృష్ణులతో ఆట,పాటలతో కేరింతలతో ఉట్టి కొట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కొండ సత్యనారాయణ,ఉపాధ్యయ బృందం,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు గ్రామస్థుల సన్మానం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ముంజాల హరికృష్ణ,సతీష్, చిలువేరు కవితలను పెద్దపల్లి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైనందున బుధవారం గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామస్థులు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కాల్వశ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి గోపగోని సారయ్యగౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులను అభినందించి ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని భావి భారతపౌరులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెల్లి రమేష్,గొడుగు రాజకొమురయ్య,వార్డు సభ్యులు గ్రామప్రజలు పాల్గొన్నారు.

## లక్ష్మిపూర్ గ్రామంలో పోషణ మాసోత్సవం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలంలోని లక్ష్మిపూర్ గ్రామంలో పోషణ మాసోత్సవం కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జి.జానకి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలలో న్యూట్రి గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలి అని తెలిపారు. రక్తహీనత, ఐరన్, విటమిన్ సి లోపం ఏర్పడకుండా ఉండుటకు గాను గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలు,పిల్లలు రోజు వారి తీసుకోవాల్సిన పోషకాహారం,మిల్లెట్స్ గురించి అవగాహన కల్పించారు.పిల్లలు,తల్లులలోని లోపపోషణ ఏర్పడకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి అని అంగన్వాడీ టీచర్లకు, పిల్లల తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో చెరుకు జాన్ గ్రామ సర్పంచ్,ఫాతిమా ఎఎన్ఎం,అంగన్వాడీ టీచర్లు,సునీత, జయపద్ర,పద్మజ, రాజమణి,పిల్లలు,తల్లులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### -మండల యూత్ అధ్యక్షులు బిడారి తిరుపతి

వెల్గటూర్,ప్రభాతవార్త :



బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి యువ కార్యకర్త కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ విభాగం అధ్యక్షుడు బిడారి తిరుపతి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేట శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం బిఆర్ఎస్‌పార్టీ యూత్ మండల అధ్యక్షులు బిడారి తిరుపతి ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం చేయడానికి యువ కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి యువ కార్యకర్త పార్టీ కోసం ఒక సైనికుడిలా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కూతురు నందిని హాజరై మాట్లాడారు.ప్రతి కార్యకర్త ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమం పథకాలను,ఎల్ఎం కొప్పుల చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి,ధర్మపురి నియోజకవర్గ ప్రజల కోసం అహర్నిశలు శ్రామిస్తున్న,మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించేలా యువత ఓ యుద్ధ సైనికుడిలా పనిచేయాలని ఆమె కోరారు.అంతకుముందు ఆమె కార్యకర్తలతో కలసి లక్ష్మి నరసింహుడిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్,కమిటీ సభ్యులు ఘనంగా శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్,యూత్ విభాగం మండల ప్రధాన కార్యదర్శి రాజుగౌడ్,ఉప అధ్యక్షుడు కోలా చరణ్,ఉపారపు సతీష్,పెద్దూరి భరత్‌కుమార్,బత్తిని భరత్,రియాజ్,గాజుల బనేశ్,కుస మధుకర్,పుదరి రాజేంధర్,అంబటి వెంకటేష్,బొడ్డు సంతోష్,ధర్మజి సతీష్,కుదురుపాక అనిల్,రాజేష్,వెన్నెల దామోదర్,రహీం,అనీఫ్,చిలువేరి తిరుపతి,భోగె ప్రేమ్‌సాగర్,ఎట్టం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉషన్నపల్లి గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని వినతి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



మండంలోని గంగారం గ్రామపంచాయతీ ఉషన్నపల్లి గ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని స్థానిక సర్పంచ్ కొనకటి మల్లారెడ్డి కి బుధవారం గ్రామ యువకులు ప్రజలు వినతి పత్రం అందించారు. సర్పంచ్ మల్లారెడ్డి స్పందించి గ్రామస్థుల కోరిక మేరకు ప్రత్యేక గ్రామపంచాయతీ తీర్మానాన్ని వారికి అందజేశారు. తక్షణమే స్పందించిన సర్పంచికి యువకులు,ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## పలు కుటుంబాలను పరామర్శించిన జడ్పీ చైర్మన్

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం రామయ్య పల్లె గ్రామంలో పలు బాధిత కుటుంబాలను బుధవారం జడ్పీ చైర్మన్ పుట్ట మధు పరామర్శించారు.కొంతం రఘు,కన్నూరి రాజమ్మ,దేవునూరి జగన్ మను వరాలు సన్విక ఇటీవలె మరణించగా వారి కుటుంబాలను మరియు వెంకట్ రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబాలను పరామర్శించారు.ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## అపర భద్రాద్రిలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

ఇల్లందకుంట,ప్రభాతవార్త :

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం నందు శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం రాత్రి 8 గంటలకు శ్రీకృష్ణ జననం, ప్రసాద వితరణ అలాగే శుక్రవారం ప్రత్యేక పూజల అనంతరం ఉదయం 9 గంటలకు శ్రీ స్వామి వారు ఇల్లందకుంట గ్రామములో పల్లకి సేవలో భక్తులకు దర్శనమిచ్చెదరని ఆలయ కార్యనిర్వహణ అధికారి కందుల సుధాకర్ తెలిపారు. కావున భక్తులు శ్రీకృష్ణాష్టమి ఉత్సవాలలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించగలరని కోరుచున్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

కృష్ణాష్టమిని పురస్కరించుకొని బైపాస్ రోడ్డులో గల తపోవన్ హైస్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు కృష్ణుడు గోపిక వేషదారణలో అందరిని ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉట్టి కొట్టడం ఆకర్షణ నిలిచింది.తదుపరి



నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకర్షించాయి.ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్వేత,కరస్పాండెంట్ అనుమల్ల శ్యామ్,ఉపాధ్యాయులు శ్రావణి,రమ్య,సరితలు,విద్యార్థులు,పోషకులు పాల్గొన్నారు.

## ఆలయాలకు గంటల బహుకరణ

### -20 కిలోల గంటలను అందజేసిన సర్పంచ్

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండ లం ధర్మారం గ్రామంలోని పెద్దమ్మ, రేణుకామాత ఆలయాలకు గంటలను బహుకరించినట్లు సర్పంచ్ గున్నాల అరుణ లక్ష్మన్ తెలిపారు. బుధవారం ఆలయాలకు 20 కిలోల బరువు గల, రూ.15 విలువ గల గంటలను ఆలయాలకు అందజేయడం జరిగిందన్నారు. తమ ఇంటి ఇలావెల్పులైనా అమ్మవార్ల ఆలయాలకు ఇలాంటి వాటిని అందజేయడం నా అదృష్టంగా బావిస్తున్నామన్నారు. ఆయన వెంట వార్డు సభ్యుడు తీగల వెంకన్న,పంచాయతీ కార్యదర్శి అభిలాష్, సిద్ధం శెట్టి శ్రీనివాస్, ప్రశాంత్, వెంగల వెంకన్న, నాగరాజు, తిరుపతి, నాగరాజు, ఎల్లయ్య, నాంపెల్లి, కిషన్, దేవరాజు,గోపాల్‌రావు, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలతో నిరుపేదల జీవితాల్లో వెలుగులు

**- ప్రభుత్వ విప్ బాల్క సుమన్, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి**

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సంక్షేమ పథకాలతో నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న మనసున్న మారాజు సిఎం కెసిఆర్ అని ప్రభుత్వ విప్ బాల్క సుమన్, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీలో చేరికలతోపాటు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వారు మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలువుతన్నాయని అన్నారు. పేదలకు కంటికి రెప్పలాగా కాపాడుతున్న ప్రభుత ్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌ను హ్యాట్రిక్ సిఎంగా గెలిపించాలని అన్నారు. ప్రజలందరూ పని చేసే ప్రభుత్వానికి అండగా నిలువాలని కోరారు. రామగుండం నియోజక వర్గ పరిధిలోని బీరువా, స్టీల్ ఫర్నిచర్, మేస్త్రీ, పెయింటర్స్ అసోసియేషన్ సభ్యులు, మూర్మూర్ గ్రామ ప్రజలు వంద మంది బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి వారు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 36 మంది సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు 25లక్షల 50వేల 500 రూపాయల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, రామగుండం నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ చేరికల కమిటీ సభ్యులు జాహిద్ పాషా, కార్పొరేటర్లు బాలరాజ్‌కుమార్, నీలం పద్మ గణేష్, అడ్డాల స్వరూప రామస్వామి, కో ఆప్షన్ మెంబర్ రఫీక్, నాయకులు జెవి రాజు, దొమ్మేటి వాసు, మీర్ ఫయాజ్ అలీ, సలీం బేగ్, ఎండి.మున్వర్ తదితరులున్నారు.

## రాజన్న సిరిసిల్ల వార్త

## ఘనంగా శ్రీకృష్ణష్టమి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సిరిసిల్ల పట్టణంలో ఇస్కాన్ అధ్వర్యంలో కృష్ణష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం శ్రీ కృష్ణష్టమి పురస్కరించుకోని పద్మనాయక కళ్యాణ మండపంలో ప్రాణనాథ అచ్యుతదాస్ అధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం 6.30 అభిషేకం,9గంటలకు దర్శన హారతి,గురుపూజ, అనంతరం దర్శనం రాత్రి 9గంటల వరకు ఉంటుందని అన్నారు. 9.30 హరినామ జప యజ్ఞం 10గంటలకు అన్నదాన సేవ, 11 గంటలకు రాజభోగ సమర్పణ, మధ్యాహ్నం 12గంటలకు రాజ భోగ హారతి,12.30 నిమిషలకు దర్శనం, సాయత్రం ధూప హారతి, 5గంటలకు భోగ నైవేద్యం, 6గంటలక అభిషేకం, మహా సంకీర్తనం 11గంటలకు నుండి సాయంత్రం 6గంటల వరకు నిర్వహించారు. హరేకృష్ణ,హరే రామ సర్మణం భక్తులు సర్మించుకున్నారు. స్వామివారి ఉయ్యాల సేవ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. టిపిటిడిసి చైర్మన్ గూడూరి ప్రవిణ్,బిజెపి నాయకులు లగిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటు నమోదు చేసుకోవాలి

**-సిరిసిల్ల అర్‌డివో అనందర్ కుమార్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త




18 సంవత్సరాలు నిండిన యువతి,యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సిరిసిల్ల అర్‌డివో అనందర్ కుమార్ విద్యార్థులకు సూచించారు. బుధవారం వికాస్ డిగ్రీ కాలేజిలో ఓటు హక్కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్‌డివో అనంద్ కుమార్ మాట్లాడుతూ ఓటరు రిజిస్టేషన్ కార్యక్రమం స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అక్టోబర్ 1నుండి 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు హక్కు నమోదు అన్‌లైన్ ద్వారా, ఫారం 6 ద్వారా నమోదు చేసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోని రాబోయే ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు నర్సింహులు, నోడల్ అధికారి షఫీ, కళాశాల ప్రిన్సిపల్ దిడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రామగిరి-ప్రభాతవార్త

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామంలోని ప్రజలంతా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని లొంక కేసారం సర్పంచ్ ఎండి.మంజూర్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు వార్డులు పరిశీలించారు. గ్రామపంచాయతీ సిబ్బంది తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. అనంతరం చెత్త చెదారం తొలగింపు కార్యక్రమం చేపట్టి డ్రైనేజిల్లో,బావుల్లో బ్లీచింగ్ పౌడర్ వేయించారు. వర్షాలు అధికంగా ఉన్న నేపథ్యంలో డ్రైనేజిల్లో,నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్‌బాల్స్ వేయాలని తద్వార సీజనల్ వ్యాధులను అరికట్ట వచ్చని అన్నారు. దీని ఫలితంగా సంపూర్ణ ఆరోగ్యం లబిస్తుందని సూచించారు.

## ఘనంగా శ్రీకృష్ణష్టమి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణంలో శాంతినగర్ యూత్ అధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణ ష్టమి వేడుకలు నిర్వహించారు. బుధవారం నిర్వహించిన వేడుకలల్లో బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు హజరయ్యారు. చిన్నారులు నృత్య ప్రదర్శన చేశారు. అనంతరం బహుమతులను చీటి నర్సింగరావు అందజేశారు. అనంతరం యువకులు,చిన్నారులు ఉట్టి కోట్టి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దూమల శ్రీకాంత్, చేరాల స్వాతి, నాయకులు,యువకులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి దాతల సాయం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ ఎనిమిదో వార్డులో నిరుపేద యువతి వివాహానికి దాతలు సాహయం అందించారు. బుధవారం ఎనిమిదో వార్డులో చీకోటి కవిత కీర్తి శేషులు వెంకటేశం దంపతుల కుమార్తె శివాని వివాహానికి బిజేపి అధికార ప్రతినిధి చెన్నమనేని కమలాకర్ కిరణం సామాను అందజేశారు. లగ్గిశెట్టి శ్రీనివాస్ చారిటెబుల్ ట్రస్ట్ ద్వారా పుస్తమట్టెలు అందజేశారు. చేపూరి నాగరాజు బియ్యం అందజేశారు. ఫంక్షన్ హాల్‌ని తక్కువ ఖర్చులతో అందించారు. ఈ కార్యక్రమంలో చిట్నెని సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గీకురు రవీందర్

**-నియామకపు పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ**

చిగురుమామిడి, ప్రభాతవార్త



బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చిగురుమామిడి మండల జడ్పీటీసీ గీకురు రవీందర్‌ను నియామకం చేస్తున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బైరి రవి కృష్ణ తెలిపారు. ఈ మేరకు నియా మకపు పత్రం అందజేస్తూ రవి కృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత చిగురుమామిడి మండల జడ్పీ టీసీగా, రెండు సార్లు చిగురు మామిడి గ్రామ సర్పంచ్‌గా, 25 సంవత్సరాల పాటు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉండి, బీసీ సంక్షేమము పట్ల అవగాహనతో, నిరంతరం బహుజన ప్రయోజనాల కోసం పోరాడే తత్వం ఉన్న వ్యక్తి అయిన గీకురు రవీందర్‌ను నియామకం చేసినట్లు ఆయన తెలిపారు. తన నియామకానికి సహకరించిన బీసీ సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్, రాష్ట్ర యువత ప్రధానకార్యదర్శి పండుగ బాలు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్, జిల్లా అధ్యక్షుడు నాగుల కనుకయ్య, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ గార్లకు కృతజ్ఞతలు తెలుపుతూ రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా బీసీల అభ్యున్నతికి కృషి చేస్తానని గీకురు రవీందర్ చెప్పారు. బీసీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ సంక్షేమ సంఘం అభివృద్ధికి నిరంతరం పాటుపడతానని వారు అన్నారు. ఈ సందర్భంగా చిగురుమామిడి మండల బీసీ సంఘ నాయకులు గీకురు రవీందర్‌ను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీలోకమాత వార్షికోత్సవ వేడుకల కరపత్రాన్ని ఆవిష్కరించిన ఆర్డీవో

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

భక్తుల కొంగు బంగారం,కోరిన కోర్కెలు తీర్చే ఇలావేల్పు,దైవం శ్రీలోక మాత పోచమ్మ తల్లి దేవాలయ 61వ వార్షికోత్సవం ఈనెల 11 సోమవారం నుండి 14 గురువారం వరకు జరుగుతాయని ఆలయ నిర్వాహకులు వెల్లడించారు. ఈ మేరకు బుధవారం ఆలయ ప్రాంగణంలో ఉత్సవాలకు సంబంధించిన ఉత్సవ కరపత్రాన్ని జగిత్యాల ఆర్డీవో నరసింహమూర్తి, పరిపాలన అధికారి రాజమనోహర్ రెడ్డిలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు గాజుల రాజేంధర్,నాగమల్ల మనోహర్,గాజోజి రాజగోపాల్‌చారి,రాఘవచారి,రేపెల్లి హరికృష్ణ,జనగామ గంగాధర్,కొయ్యడ సత్యనారాయణ,హరి వడ్లురి,ఆలయ పూజారి అంగడి మఠం చరణ్,తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు జగిత్యాల ఆర్డీవో నరసింహమూర్తి పాలనాధికారి రాజమనోహర్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవోతోపాటు పాలనాధికారి ఆలయ నిర్వాహకులు శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు.



# తెరపైకి మళ్లీ హుజూరాబాద్ పి.వి. జిల్లా ఏర్పాటుకు ప్రజల డిమాండ్

**- రాజకీయ పార్టీల అభ్యర్థుల మెడకు చుట్టుకుంటున్న ఉచ్చు**

**- ఏకమవుతున్న పాత తాలూకా ప్రజలు.. జెసి అండదండలు**

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత కొత్త జిల్లాల ఆవిర్భావ సమయంలో 2016-2020 వరకు హుజూరాబాద్ గడ్డపై ఈ ప్రాంత ప్రజలు భారత మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి. నర్సింహారావు పేరున హుజూరాబాద్ కేంద్రంగా పి.వి.జిల్లా ఏర్పాటు చేయాలని ఉవ్వెత్తున్న పొరాటాలు ఎగిసిపడ్డాయి. రోజుల తరబడి జెసి ఆధ్వర్యంలో మేధావివర్గాలు స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద రిలే నిరాహార దీక్షలు కొనసాగించాయి. అప్పటి అధికారం చేతులో ఉన్న నేతలు ప్రజల మనోభావాలను గుర్తించడంలో పూర్తిగా విఫలమయ్యారని, ఈ ప్రాంత మేధావి వర్గాలు, రాజకీయ విశ్లేషకులు, నాటి నుండి నేటి వరకు ఆ నేతలపై విరుచుకుపడుతున్నారు. ఆనాడు అంటుకున్న అగ్ని కుంపటి ఇంకా హుజూరాబాద్ పాత తాలూకా ప్రాంతంలో పొగ సూరుతునే ఉంది. తెలంగాణ రాష్ట్ర శాసనసభకు కొద్ది నెలల్లో ఎన్నికలు జరగబోతున్న ఈ తరుణంలో హుజూరాబాద్ నియోజకవర్గం నుండి పోటీచేసే అభ్యర్థిని భారత రాష్ట్ర సమితి ఇప్పటికే ప్రకటించగా, బిజెపి పార్టీ తరుపున ప్రస్తుత ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆయనే అభ్యర్థి అని ఆ పార్టీ వర్గాలు తేల్చేసాయి. ఇంకా కాంగ్రెస్, బిఎస్పి, వామపక్ష పార్టీలైన సిపిఐ, సిపిఎం పార్టీలు అభ్యర్థుల ఎంపికలో నిమగ్నమై ఉన్నాయి. హుజూరాబాద్ నియోజకవర్గం నుండి వివిధ రాజకీయ పార్టీల నుండి ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థుల మెడకు పి.వి. జిల్లా ఏర్పాటు ఉచ్చు బిగ్గరగా బిగిస్తున్నది. జిల్లా ఏర్పాటుకు హామీ ఇచ్చే అభ్యర్థి సత్తా కలవాడై ఉండాలి, ప్రజల మనోభావాలను అర్థం చేసుకునేవాడై ఉండాలి, ప్రజల పక్షాన నిలిచి పోరాడేవాడై ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. హుజూరాబాద్ కేంద్రంగా పి.వి.జిల్లా ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజల అకాంక్షను ఇక్కడి జెసి నేతలు, విధ్యావంతుల వేదిక 2016-2020 వరకు చేసిన పొరాటాలు ఇప్పుడు అంతకు మించి జరిగే రీతిలో తాలూకా పరిధిలో పావులు కదుపుతున్నారు. ఆనాటి ప్రజల ఆకాంక్షను పి.వి. జిల్లా ఏర్పాటు ఆవశ్యకతను ముద్రించి, పంపిణీ చేసారు. ఇప్పుడు తిరిగి అదే కరపత్రాన్ని అలాగే హుజూరాబాద్ జిల్లా ఏర్పాటు కోసం ఆనాడు ప్రభుత్వం కోరిన భౌగోళిక స్వరూపాన్ని, ఆనాడు సర్వేలు జరిపిన సమగ్ర సర్వే ద్వారా లభించిన జనాభాను పొందుపరుస్తూ, రాజకీయ నిపుణులు తయారు చేసిన నమూనా జిల్లా చిత్రాన్ని జెసి ప్రభుత్వానికి పోస్టు చేసింది. ఆనాడు కాకతీయుల రాజధానిగా కొనసాగిన చారిత్రాత్మకమైన వరంగల్ పట్టణాన్ని రెండు జిల్లాలుగా ఏర్పాటు చేసి, హన్మకొండ కేంద్రంగా ఒకే చోట రెండు జిల్లాలను నిర్వహిస్తున్న విషయంలో ప్రభుత్వ పెద్దలు హుజూరాబాద్‌ను పి.వి. జిల్లాగా ఏర్పాటు చేయడం కోసం సమలోచనలు చేయాలని ఈ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. హన్మకొండ జిల్లాలోని కమలాపూర్, ఎల్కతుర్తి, భీమాదేవరపల్లి, మూడు మండలాలు ఒకప్పటి హుజూరాబాద్ పాత తాలూకాకు చెందిన వాటివే, 2009 వరకు హుజూరాబాద్ నియోజకవర్గం పరిధిలోనివే.. అన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలి.పి.వి. నర్సింహారావు రాజకీయ జీవితం 1952లో హుజూరాబాద్ నుండి జరిగిన తొలి లోకసభ ఎన్నికల్లో కరీంనగర్




కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసారు. పి.వి. నర్సింహారావు స్వగ్రామమైన వంగర హుజూరాబాద్ నుండి కేవలం 12కిలోమీటర్ల దూరంలో ఉన్న విషయం రాష్ట్ర ప్రభుత్వానికి తెలియదా...? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. హుజూరాబాద్ కేంద్రంగా పి.వి. జిల్లా ఏర్పాటు విషయాన్ని అప్పటి రాష్ట్ర మంత్రి ఈటల రాజేందర్, అప్పటి రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి లక్ష్మీకాంతరావు, అప్పటి లోకసభ సభ్యులు బోయినపల్లి వినోద్‌కుమార్‌లకు రాష్ట్ర ముఖ్యమం త్రి దృష్టికి తీసుకువెళ్లడంలో ఈ ముగ్గురు నేతలు విఫలమయ్యారన్న భావన ఇప్పటికి హుజూరాబాద్ ప్రాంత ప్రజల్లో అంటుకున్న అగ్ని కుంపటి , నిప్పుల రగులుతూనే ఉన్నది. ఈ విషయంలో ఈ ముగ్గురు నేతలు పూర్తిగా విఫలమయ్యారని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. వీరి మధ్య సమన్వయ లోపం వల్లనే ఆనాడు హుజూరాబాద్ జిల్లా ఏర్పాటు జరగలేదని, ఇక్కడి ప్రజలు వాపోతున్నారు. రాష్ట్రంలో ఆనాడు 33జిల్లాల ఏర్పాటును అదృష్ట సంఖ్యగా భావించి చేసుకున్న కొత్త జిల్లాల సరసన పి.వి. జిల్లా హుజూరాబాద్ కేంద్రంగా ఏర్పాటు చేయకపోవడం మన నేతల చిత్తశుద్ధి బయట పడిందని ఈ ప్రాంత ప్రజలు బాహటంగా విమర్శిస్తున్నారు. కరీంనగర్ జిల్లాలోని శంకరపట్నం, సైదాపూర్ మండలాలు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్లపల్లి, టేకుమట్ల, మొత్తం 13మండలాలతో కూడిన హుజూరాబాద్ కేంద్రంగా పి.వి. జిల్లా ఏర్పాటు చేయాలని ఆనాటి నుండి ఈనాటి వరకు ఈ ప్రాంత ప్రజలు ఉద్యమాల ద్వారా డిమాండ్ చేస్తూనే ఉన్నారు. రేపు జరగబోయే శాసనసభ ఎన్నికల్లో హుజూరాబాద్‌ను పి.వి.జిల్లా ఏర్పాటు ప్రధాన ప్రజల ఎజెండాగా సుమారు రెండు లక్షల 50వేల మంది ఓటర్లు అభ్యర్థుల ముందు పెట్టబోతున్న అగ్ని పరీక్ష. ధర్మంగా తెలంగాణ ప్రభుత్వం స్వర్గీయ పి.వి. నర్సింహారావుపైన, ఈ ప్రాంత ప్రజలపైన ఆవగింజంత ప్రేమ, అభిమానాలు ఉంటే ఆనాడు ప్రపంచ దేశాలకు భారత దేశ ప్రధానిగా పేరు ప్రఖ్యాతలు గడించిన తెలంగాణ తెలుగు బిడ్డ పేరున తెలంగాణ ప్రభుత్వం ఆత్మవలోకనం చేసుకుని, పి.వి. నర్సింహారావు పేరున హుజూరాబాద్ జిల్లాగా ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఒక మహానీయుని పేరుమీద చరిత్ర పూటల్లో పి.వి. నర్సింహారావు పేరు మీద చరిత్ర పుటల్లో నిలిచిపోతుందని ఈ ప్రాంత ప్రజలు తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# తాత్కలిక సీనియారిటీ జాబితాపై అభ్యంతరాలను సెప్టెంబర్ 7లోగా తెలియజేయాలి

**- డిఈవో మాధవి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల జిహెచ్ఎం గ్రేడ్ 2 పదోన్నతికి సంబంధించిన తాత్కలిక సీనియారిటీ జాబితాపై అభ్యంతరాలు ఏమైనా ఉంటే సెప్టెంబర్ 7న డిఈవో కార్యాలయంలో సమర్పించాలని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఉపాధ్యాయుల జిహెచ్ఎం గ్రేడ్ 2 పదోన్నతికి సంబంధించిన తాత్కలిక సీనియారిటీ లిస్ట్ జిల్లా వెబ్ సైట్, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో పొందు పరచడం జరిగిందని, తాత్కలిక జాబితాకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే, సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో సంబంధిత ప్రధానోపాధ్యాయుల ధ్రువీకరణ పత్రాలతో సెప్టెంబర్ 7న జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్‌లో సమర్పించాలి ్ందిగా ఆమె తెలిపారు.

# కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

**- కాంగ్రెస్‌లో యువకుల చేరిక - కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల మున్సిపల్ 48 వార్డు తారకరామ నగర్‌కు చెందిన యువకులు బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.ఈ సందర్భంగా యువకులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్‌పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా కృషిచేయాలని పిలుపునిచ్చారు.సిఎం కెసిఆర్ ప్రజా వ్యతిరేక విధానాన్ని ఎండగట్టాలని,కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని వివరించాలన్నారు.రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టేందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు.యువకులు పార్టీకి వెన్నుముక అని,కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య,సీనియర్ నాయకులు తాటిపర్తి దేవేంధర్‌రెడ్డి,మాజీ కౌన్సిలర్ దయాల శంకర్,పులి రాము,హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

**- అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలో సీనియర్ సిటిజన్స్, దివ్యాంగులందరూ ఓటర్లుగా గుర్తించబడాలని అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ) లక్ష్మీ కిరణ్ అన్నారు. బుధవారం కలెక్టరేటన ఆడిటోరియంలో సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులకు నిర్వహించిన ఓటర్ అవగాహన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగవైకల్యం, వృద్ధాప్యం కేవలం శరీరానికి మాత్రమేనని, వీరు అన్ని అవయవాలు సక్రమంగా పనిచేసే సకాలాంగులతో సమానమని అన్నారు. జిల్లాలో దివ్యాంగులు, వృద్ధులందరూ ఓటర్లుగా నమోదు కాబడలాని అన్నారు. ఓటరు జాబితాను ప్రచురించి స్పెషల్ క్యాంపేన్‌లను జిల్లాలో నిర్వహించడం జరిగిందని, వీటి ద్వారా నూతన ఓటర్ల వివరాలు, నమోదు చేయడం, జాబితాలో మార్పులు చేర్పులను అవకాశాన్ని కల్పించడం జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో దివ్యాంగులు, వృద్ధుల కొరకు ర్యాంపులు, వీల్ చైర్లు మొదలగు ప్రత్యేక సౌకర్యాలను కల్పించడం జరిగిందని అన్నారు. యువకుల కంటే ఎక్కువగా దివ్యాంగులు, వృద్ధులే ఓటు హక్కును బాధ్యతగా భావించి పట్టుదలతో ఓటు వేయడంలో ముందుంటారన్నారు. అదేవిధంగా మన కుటుంబంతో పాటు ఇంటి సమీపంలో 18 సంవత్సరాలు పూర్తిచేసుకున్న యువతి, యువకులను ఓటర్లుగా గుర్తించేలా చూడాలన్నారు. ఆన్లైన్ వెబ్‌సైట్ ద్వారా స్వయంగా మొబైల్‌లో ఓటర్ జాబితాలో వివరాలను చూసుకునే అవకాశం కూడా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డిఓ కె.మహేశ్వర్, డిఆర్డిఓ శ్రీలతరెడ్డి, డిడబ్ల్యూఓ సరస్వతి, స్వీప్ నోడల్ అధికారి బి.రవీందర్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కేశవరెడ్డి, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మోసం అంజయ్య, డే కేర్ సెంటర్ ప్రెసిడెంట్ జనార్ధన్ రావు తదితరులు పాల్గొన్నారు.




# బడులకు తాళాలు

**- పత్తాలేని ఉపాధ్యాయులు - సమాచారం ఇవ్వకుండానే విధులకు డుమ్మా**

**- పర్యవేక్షించని విద్యాశాఖ అధికారులు - ఆగ్రహం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు, స్థానికులు**

**- విద్యార్థుల జీవితాలతో అడుకుంటున్న ఉపాధ్యాయులు**

**- ఉపాధ్యాయుల పై చర్యలకై తల్లిదండ్రుల డిమాండ్**

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి ఫిర్యాదు చేస్తామన్నా స్థానికులు**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** విద్యారంగానికి ప్రభుత్వం పెద్ద పీట వేయడమే కాకుండా ఆదిశగా అడుగులు వేస్తుంది. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటోంది. కానీ విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యానికి మాత్రం గ్రామీణ ప్రాంత విద్యార్థులు నాణ్యమైనా విద్య అందనీ ద్రాక్షగా మారుతోందనీ అనడానికి నిదర్శనంగా ఈ ఘటన నిలుస్తుంది. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ప్రాఠశాలలకు తాళాలు వేసి, ఉపాధ్యాయులు విధులకు రాకుండా డుమ్మా కొట్టారు. దీంతో ఉపాధ్యాయులు రాకపోవడం, బడులకు తాళాలు దర్శనమివ్వడంతో విద్యార్థులు వెనుదిరిగారు. కేవలం జడ్పీ ఉన్నత పాఠశాలలో అటెండర్ కత్తిలాల్ మాత్రం విధుల్లో పాల్గొన్నాడు. లక్షల్లో జీతాలు తీసుకోని విద్యార్థులు విద్య బుద్దులు చెప్పకుండా, విద్యాశాఖ అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా బడులకు తాళాలు వేసి వెళ్లడం పై స్థానికులు, విద్యార్థులు తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే విద్యాశాఖ నుంచి 6న పాఠశాలలకు ఆప్సనల్ లివ్ ఇస్తున్నామని చెప్పి, తిరిగి అదే విద్యాశాఖ గురువారంకు పొడగించింది.





దీంతో ఉపాధ్యాయులు బుధవారం సెలవు కావడంతో పాఠశాలలకు వెళ్లెందుకు సిద్ధపడలేదు. దీంతో ఉదయం పూట తిరిగి ఉపాధ్యాయులు బడులకు వెళ్లాలని సమాచారం ఇవ్వడంతో కొంత మంది ఉపాధ్యాయులు వెళ్లి, విద్యార్థులు లేకున్నా పాఠశాల వేళల వరకు విధులు నిర్వహించారు. కానీ నాగారం గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మాత్రం 11.30లకు విధులకు హాజరయ్యారు. పల్లిమక్త ప్రాథమిక పాఠశాలలోకి వరద నీరు వచ్చినప్పటికి, ముగ్గురే విద్యార్థులు వచ్చినప్పటికి, ఇద్దరు ఉపాధ్యాయులు విధులు హాజరయ్యారు. ఉపాధ్యాయుల పనితీరు పై పర్యవేక్షించాల్సిన విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం చేయడం వల్లే బడులకు తాళాలు వేసి, ఎలాంటి అనుమతులు పొందకుండా ఉపాధ్యాయులు విధులు డుమ్మా కొట్టారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పుడిప్పుడే ప్రభుత్వ పాఠశాలల పై విద్యార్థులకు, తల్లిదండ్రులకు నమ్మకం కలుగుతున్న సమయంలో బడులకు తాళాలు వేసి వెళ్లడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. విద్యారంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం పాటుపడుతుంటే, మరో పక్కా ఉపాధ్యాయులు బడులకు తాళాలు వేసి వెళ్లడంతో ప్రభుత్వ ఆశయానికి తూట్లు పోడిచిన ఉపాధ్యాయుల పై శాఖ పరంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని స్థానికులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయమై పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ ఎరవేల్లి విజయ్‌ను వివరణ కోరగా బడులకు తాళాలు వేసి వెళ్లుతున్న విషయం తనకు కూడా తెలియదన్నారు. ఇలా తాళాలు వేసి వెళ్లి ఉపాధ్యాయులు లేకుంటే విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. ఇలాంటి సంఘటన మరోమారు చోటు చేసుకోకుండా డీఈవో దృష్టికి తీసుకవెళ్లుతామని అన్నారు.

# మత సామరస్యంతో, సుహృద్భావంతో పండుగలు జరుపుకోవాలి

- కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు





**కరీంనగర్ క్రైమ్ ప్రభాతవార్త:** మత సామరస్యం, సహోదర భావంతో పండుగలు జరుపుకోవాలని నగర పోలీస్ కమీషనర్ సుబ్బరాయుడు అన్నారు. బుధవారం పోలీస్ హెడ్ క్వార్టర్ నందు పీస్ కమిటీ సభ్యులతో ఈనెల రానున్న ప్రముఖ పండుగలైన గణేష్ చతుర్థి, మిలాద్ ఉన్ నబిల దృష్ట్యా నగరంలోని అన్ని వర్గాల మత పెద్దలతో(50 మంది) శాంతి సంక్షేమ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు మాట్లాడుతూ.. అన్ని మతాలకు చెందిన ప్రజలు సోదర భావంతో శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకుంటూ, మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలన్నారు. శాంతి భద్రతలు అదుపులో ఉన్నచోటే అభివృద్ధి వేగంగా జరుగుతుందని ప్రజలు గుర్తించాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉన్నప్పటికీ ఏదేని చిన్న చిన్న సంఘటనలు జరిగితే వాటిని రాజకీయలకు ముడిపెట్టొద్దన్నారు. ఏ వర్గం వారికైనా ఇతరుల వలన ఇబ్బందికర సమస్యలు తలెత్తితే, పరిష్కారానికై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలే తప్ప స్వతహాగా వ్యవహరించకూడదన్నారు. ఇటీవల సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు, సత్య దూరం అయిన విషయాలు, ఇతరుల మనోభావాలు దెబ్బతినేవిధంగా అభ్యంతరకర పోస్టులు పెట్టె అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రజలు ఆ పోస్టులను చూసినవెంటనే ప్రతిస్పందించకుండా, సంయమనం పాటిస్తు అట్టి పోస్టుల్లో నిజ నిజాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలని, అందుబాటులో ఉన్న సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలే తప్ప చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని, ఒకవేళ ఉల్లంఘించిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గతంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని, ఈ సారి కూడా శాంతియుతంగా పండుగలు జరిగేలా అన్ని వర్గాల ప్రజలు, మత పెద్దలు సహకరించాలని కోరారు. ఈ సంవత్సరం నూతనంగా ఏర్పాటు చేసే గణేష్ మండపాల సమాచారాన్ని సంబంధిత పోలీస్ అధికారులకు తప్పకుండా తెలియజేయాలని తెలిపారు. అందువలన మండపం వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపే అవకాశం ఉంటుందని, అనుమతులకు అనుగుణంగా పోలీస్ గస్తీ నిర్వహిస్తామని తెలిపారు. గణేష్ మండపాల వద్ద బాధ్యత కలిగిన నిర్వహణ కమిటీ సభ్యులు, సీసీ కెమెరా ఏర్పాటు, షాట్ సర్క్యూట్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాలు, పందల్ వద్ద విద్యుత్ వైర్ల పట్ల జాగ్రత్త వహించాలని, నిర్వహణ సభ్యులు పోలీసులకు సహకరిస్తూ శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎ.లక్ష్మినారాయణ(శాంతి భద్రతలు) సి.రాజు అడిషనల్ డిసిపి(పరిపాలన), ఎసిపిలు శ్రీనివాస్, నరేందర్, కరుణాకర్, జీవన్‌రెడ్డి, సర్వర్, ప్రతాప్, ఇన్‌స్పెక్టర్‌లు వెంకటేష్, రవికుమార్, రాంచందర్‌రావు, ఇంద్రసేనా రెడ్డి, ప్రదీప్, సురేష్, విశ్వహిందూ పరిషత్‌కి చెందిన విభాగ్ గో రక్ష ప్రముఖ్ వి.రాధాకృష్ణరెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు టి.నవనీతరావు, జిల్లా కార్యదర్శి ఏ.విద్యాసాగర్, అబ్దుల్ గఫార్, ముజఫర్, జియాఉల్లాఖాన్, తిజో మూర్తి, ఇతర మత పెద్దలు, శాంతి సంక్షేమ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భగవతిలో కృష్ణాష్టమి వేడుకలు



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్క రించుకొని వేడుకలను భగవతి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ బి. రమణారావు, కరెస్పాండెంట్ బి.విజయలక్ష్మి దీప ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్ని చిన్ని కృష్ణులతో, చిన్నారి గోపికలతో, బలరాములు వేషధారణతో చిన్ని కృష్ణుల చిలిపి అల్లరి పనులతో కార్యక్రమం ఆద్యంతం ఆకట్టుకునేలా కొనసాగింది. వేదికపై చిన్నారులు కృష్ణ నామ సంకీర్తనలతో, నృత్య గీతాలతో అలరింప చేశారు. కృష్ణుని అల్లరి చేష్టల నుండి గీతోపదేశం వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు చక్కగా వివరించారు. ఉట్టి కొట్టే కార్యక్రమంతో ముగించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బి.రమణారావు మాట్లాడుతూ.. శ్రీ కృష్ణ జననం నుండి శ్రీ కృష్ణుని జీవితం సర్వ మానవాళికి ఆదర్శ ప్రాయమని, అల్లరి చేష్టలతో పాటు, ఆధ్యాత్మికత వైపు తన గీతోపదేశంతో వ్యక్తిత్వ వికాసం మానవాళికి తర తరాల మార్గ నిర్దేశనం చేస్తుందని తెలియజేశారు. చిన్నారుల తల్లిదండ్రులకు చిన్నారులకు శ్రీ కృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, తన అభినందనలు తెలియజేశారు.

## కోరా జాన్సన్ పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** నగరంలోని కోరా జన్సాన్ పాఠశాలల్లో ముందస్తు కృష్ణాష్టమి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. చిన్నారులు శ్రీకృష్ణ, గోపిక వేషధారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం, హరికృష్ణ, వంగళ సంతోషరెడ్డి పాల్గొని విద్యార్థుల కోలాహాలంతో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. డైరెక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ.. చిన్నారుల వేశధారణకు ముగ్ధులై ప్రశంసించారు. కృష్ణుని జన్మదినాన్ని తెలుగువారందరూ భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. చిన్నారులను వారికి ఎంతో ఇష్టమైన కృష్ణుని గోపికమ్మ వేశదారణలో తయారు చేస్తారు అని వాక్యనించారు. పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులకు, విద్యార్థులకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లలందరూ ఎంతో ఉత్సాహంగా ఆట పాటలతో పాల్గొన్నారు.



## దుర్శేడ్‌లో బీసీల సింహగర్జన కరపత్రం ఆవిష్కరణ



**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** సెప్టెంబర్ 10వ తేదీన హైదరాబాద్‌లోని సరూర్ నగర్ స్టేడియంలో జరిగే బీసీల సింహ గర్జన కరపత్రంను బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్ ఆవిష్కరించారు. బుధవారం దుర్శేడ్ గ్రామంలో బీసీ మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషి ఆధ్వర్యంలో నిర్వహించిన కరపత్రం ఆవిష్కరణ సందర్భంగా ప్రకాష్, జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్‌లు మాట్లాడుతూ.. జనాభా దామాషా ప్రకారం చట్ట సభల్లో బీసీలకు ప్రాతినిత్యం ఉండాలని అన్నారు. మేమెంతో మాకంత, ఓటు మనదే సీటు మనదే అనే నినాదంతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. కావున కరీంనగర్ జిల్లా నుంచి పార్టీలకు అతీతంగా బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని సింహగర్జనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గంగిపెల్లి అరుణ, జ్యోతి, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో కృష్ణష్టమి వేడుకలు



**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :** స్థానిక 11వ డివిజన్‌లోని కట్టారాంపూర్‌లో గల కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో బుధవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు చాలా కోలాహాలంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతికుమార్, డైరెక్టర్ నల్ల దశరథమ్, శ్రీకృష్ణభగవాన్‌కు పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. పాఠశాలలోని చిన్నారులందరూ శ్రీకృష్ణ, గోపిక వేషధారణలతో వచ్చి నృత్యాలతో అలరించి, పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొని చూపరులను అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ క్రాంతికుమార్ మాట్లాడుతూ .. శ్రీమహావిష్ణువుని 8వ అవతారమే శ్రీకృష్ణఅవతారం అని, శ్రీకృష్ణుని పుట్టిన రోజున శ్రీకృష్ణ జన్మాష్టమిగా జరుపుకుంటామని తెలిపి శ్రీకృష్ణ జన్మాష్టమి విశిష్టతను విద్యార్థులందరికి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దంపతులు గున్నాల క్రాంతికుమార్, అర్చన, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకబృందం పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో ఓటర్ అవగాహన సదస్సు




**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** స్థానిక అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం జిల్లా ఎన్నికల యంత్రాంగం ఆధ్వర్యంలో ఓటరు అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా నోడల్ ఆఫీసర్ వి.పద్మావతి, జిల్లా మార్కెటింగ్ అధికారి, విశిష్ట అతిథిగా ఎఈఆర్‌ఓ నవీన్, తహసిల్దార్ కరీంనగర్ రూరల్ విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుదం లాంటిదని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. నోడల్ ఆఫీసర్ వి.పద్మావతి, ఎఈఆర్‌ఓ నవీన్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పరిరక్షణలో యువత పాత్ర కీలకం అని, ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయలక్ష్మి, జి.చంద్రశేఖర్‌రెడ్డి, కళాశాల నోడల్ ఆఫీసర్ ఎన్.అయిలయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పారమిత పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు



**కరీంనగర్ కల్చరల్ ప్రభాతవార్త:** స్థానిక నగరంలోని పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు నయనానందకరంగా నిర్వహించారు. ఈ వేడుకలను పారమిత పాఠశాలల డైరక్టర్ ప్రసూన ప్రసాదరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేడుకల్లో చిన్నారులు వేసిన గోపికలు, చిన్ని కృష్ణుని వేషదారణలు కార్యక్రమానికి శోభను తెచ్చాయి. వేడుకల్లో భాగంగా ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్నారులు ఆనందంగా పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో యశోద కృష్ణుని వేషధారణ పోటీలో తల్లులు, విద్యార్థులు పాల్గొనగా ఉత్తమ వేషధారణకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. అలాగే విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ప్రసూన ప్రసాదరావు మాట్లాడుతూ.. కృష్ణాష్టమి ప్రత్యేకతను వివరిస్తూ బాల్యదశ నుండే మన పిల్లలు మన సంస్కృతి సంప్రదాయాల గురించి నేర్చుకుని ప్రదర్శించడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు కృష్ణాష్టమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల అధినేతే డాక్టర్ ఇ.ప్రసాదరావు, డైరెక్టర్లు వినోదరావు, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, ఎస్ఓడి తిరుపతిరావు, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్విన్‌ట్రీ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** శ్రీకృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక ఆర్విన్‌ట్రీ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణాన్ని రకరకాల పువ్వులతో సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ బి.రమణరావు హాజరై జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. పాఠశాల చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపిక, బలరామ వేషధారలతో అలరించారు. కార్యక్రమలలో భాగంగా ఉట్టి కొట్టే ఘట్టం ఎంతగానో అలరించింది. తదుపరి రమణరావు మాట్లాడుతూ.. శ్రీకృష్ణుని లీలలు ఎంతవిన్నా తనివిదీరదని, ఈ లోకానికే అద్భుతమైన, ఆదర్శవంతమైన భగవద్గీతను అందించారని అన్నారు. నేటి కాలంలో భగవద్గీత ఒక జీవిత దర్శిని అని తెలిపారు. చివరగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పాఠశాలల డైరెక్టర్ బి.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఎవరిని వరిస్తుందో...?

- కాంగ్రెస్ టికెట్ కోసం 11 మంది అభ్యర్థులు దరఖాస్తులు
- టికెట్ అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకుంటున్న అభ్యర్థులు
- పత్తి, బల్మూరి ఇద్దరిలో ఒకరికి టికెట్ దక్కే ఛాన్స్ ఉందంటున్న రాజకీయ పరిశీలకులు
- స్థానికులకు టికెట్ కేటాయిస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు

జమ్మికుంట, ప్రభాత వార్త:




హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులుగా టికెట్ కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు పోటాపోటీగా దరఖాస్తులు చేసుకున్న విషయం విధితమే. ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్, జమ్మికుంట పట్టణానికి చెందిన జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పత్తి కృష్ణారెడ్డి, మాజీ మంత్రి ముద్దసాని దామోదర్ రెడ్డి తనయుడు ముద్దసాని కశ్యప్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సాయిని రవి, జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక, ఇల్లందకుంట మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గూడెపు సారంపాణి, మానకొండూరు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్యాట రమేష్, కమలాపూర్ కి చెందిన ఓబిసి రాష్ట్ర కో ఆర్డినేటర్ రవీందర్, రిటైర్డ్ సిఐ దాసరి భూమయ్య, సైదాపూర్ మండలం వెన్నంపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఒంటెల లింగారెడ్డి, హుజురాబాద్ మండలం కనుకుల గిద్దె గ్రామానికి చెందిన జాలి కమలాకర్ రెడ్డి మొత్తం 11 మంది హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఏ పార్టీలో లేని పోటీ కాంగ్రెస్ పార్టీలో నెలకొనడం చర్చనీయాంశంగా మారింది. కర్ణాటకలో అనన్యంగా కాంగ్రెస్ పార్టీ గెలుపొందడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం పెరిగింది. కర్ణాటక ఫలితాలే తెలంగాణ రాష్ట్రంలో వస్తాయని భావిస్తున్న కాంగ్రెస్ నాయకులు టికెట్ కోసం అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఆశావాహులు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయిస్తే గెలిసి తీరుతామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే మరి. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ పొందిన అభ్యర్థి అధికార పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీ తరపున పోటి చేస్తున్న పాడి కౌశిక్ రెడ్డిని, బిజెపి పార్టీ తరపున పోటీలో ఉన్న మాజీ మంత్రి, బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటి చైర్మన్ ఈటల రాజేందర్ లను ఏ విధంగా తట్టుకుంటారో అని హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు ఆసక్తిగా ఎదిరిస్తున్నారు. 11 మంది టికెట్ కోసం పోటీ పడుతున్న ఆశావాహుల్లో కాంగ్రెస్ సెల్ జిల్లా అధ్యక్షుడు పత్తి కృష్ణారెడ్డి ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటి చేసి ఓటమి చెందిన ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు, యువనేత బల్మూరి వెంకట్ మధ్యనే పోటీ ఉందని ఈ ఇద్దరి నాయకుల్లో ఎవరికో ఒకరికి కాంగ్రెస్ పార్టీ టికెట్ దక్కే ఛాన్స్ ఉందని, రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆపద సంపదకు కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండే స్థానికులకు టికెట్ కేటాయిస్తే బాగుంటుందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు వారి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకునే స్థానిక నాయకులకు టికెట్ కేటాయించాలని, కార్యకర్తలు, ప్రజలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే.

# హుజూరాబాద్ వార్త



## ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం రామన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు అనంతుల సదాలక్ష్మి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కాగా, జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సదాలక్ష్మికి ఉత్తమ టీచర్ అవార్డును జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా, జగిత్యాల, కోరుట్ల ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్, విద్యాసాగర్ రావు లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆడిషనల్ కలెక్టర్ బిఎస్ లతా, జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత, జిల్లా విద్యాధికారి జగన్‌మోహన్ రెడ్డి, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత

- జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనదని, ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత అని జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం అన్నారు. బుధవారం జమ్మికుంట మండలంలోని అంకుశాపూర్ గ్రామంలో మాక్ ఓటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... 18 సంవత్సరాలు వయసు నిండిన యువతి, యువకులు అందరూ నూతన ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అందరూ కూడా ఓటింగ్ పాల్గొనాలని సూచించారు. దేశ భవిష్యత్తును నిర్ణయించేది, నూతన రాజకీయ వ్యవస్థను నిర్మాణం చేసేది ఓటు హక్కు అని వారు గుర్తు చేశారు. జనవరి 25న ఓటర్ల దినోత్సవంగా భారత ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఓటు హక్కు అనేది గతంలో కొన్ని వర్గాలకు మాత్రమే ఉండేదని, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానంతో అన్ని వర్గాలకు అన్ని జాతులకు ఓటు హక్కు కల్పించిన గొప్ప మహానీయుడని కొనియాడారు. భారత రాజ్యాంగంలో ఓటు హక్కు విలువ ఎంతో గొప్పదని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అంకుషాపూర్ గ్రామ సర్పంచ్ కడిపికొండ రాజిరెడ్డి మాక్ ఓటు నిర్వాహకురాలు హేమలత, బిఎల్ఓ శారద, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ మిలీనియం ప్లే స్కూల్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలో న్యూ మిలీనియం ప్లే స్కూల్ లో బుధవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్ని పిల్లలు శ్రీ కృష్ణుడు, గోపికల వేషాధారణతో రావడం, వారి నృత్యాలతో కనువిందు చేయడం జరిగిందని న్యూమిలీనియం స్కూల్స్ చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... న్యూ మిలీనియం ప్లే స్కూల్ ప్రారంభించినప్పటి నుండి సందర్భాన్ని బట్టి పిల్లలకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం వారు కూడా ఎంతో ఉత్సాహంతో ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే కృష్ణాష్టమి వేడుకలను ప్రిన్సిపల్ వరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో పిల్లలతో ఘనంగా నిర్వహించడం జరిగిందని పిల్లలు కూడా ఉత్సాహంతో ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొని ఆటపాటలతో అటు అధ్యాపక బృందాన్ని ఇటు తల్లిదండ్రులను వారి ప్రతిభతో ఆశ్చర్యపరిచారని ఆయన తెలిపారు. అంతేకాకుండా న్యూ మిలీనియం ప్లే స్కూల్ లో ప్రతి శనివారం కలర్స్ డే నిర్వహిస్తూ ఒక్కొక్క కలర్ పై వారికి అవగాహన కల్పించడం జరుగుతుందని , మన సంస్కృతి సాంప్రదాయాలను వారికి తెలిసే విధంగా చేయడం జరుగుతుందని అన్నారు. పిల్లల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి వేడుకలు దోహదపడతాయని పిల్లలు కూడా ఉత్సాహంతో ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని భవిష్యత్తులో మరిన్ని వైవిధ్యమైన కార్యక్రమాలతో పిల్లలకు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ వరుణ్ రెడ్డి, ఉపాధ్యాయులు అజార్, లావణ్య గౌరీ, మాధవి, మమత, శారద, స్వప్న, శ్రీలత, పావణి, మినహాజ్ శివ కుమార్, కిరణ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన

మల్యాల, ప్రభాత వార్త:

ఆయిల్ ఫామ్ సాగు చేయడం వల్ల రైతులకు అధిక లాభాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వీటి సాగుపై ఆసక్తి చూపాలని జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్ అన్నారు. బుధవారం మల్యాల రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగు పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి రైతు వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించాలని, రైతులకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, రైతు బంధు కో ఆర్డినేటర్ రాజేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటి ఉపాధ్యక్షులు ఆసం శివ కుమార్, మండల వ్యవసాయ అధికారి చంద్ర దీప, హార్టికల్చర్ అధికారి శ్యాం కుమార్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## దుర్గ భవాని మార్బుల్, గ్రానైట్ షాపును ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ఆకుల సతీష్ కు చెందిన నూతనంగా ఏర్పాటు చేసిన దుర్గా భవాని మార్బుల్, గ్రానైట్ షాపును జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బి. శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, కడెం జనార్ధన్, గుత్తి ప్రతాప్, మురికి మహేందర్, తిరుపతయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే సిఎం కేసీఆర్ లక్ష్యం

- ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



పేద ప్రజల సంక్షేమమే సిఎం కేసీఆర్ లక్ష్యమని, పేదల సంక్షేమం కోరకు కోట్లాది రూపాయల నిధులను ఖర్చు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం జమ్మికుంట మండలంలోని నాగంపేట, శాయంపేట, శంఖునిపల్లి తదితర గ్రామాల్లో పర్యటించి బాధితులకు సిఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులను ప్రజలను ఉద్దేశించి మాటా డుతూ... ప్రజా సేవ చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చానని, నన్ను ఆశీర్వదించి సిఎం కేసీఆర్ ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ పదవులు ఇచ్చాడని, అయినప్పటికి మీ ఆశీర్వాదంతో ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని ఒక్క అవకాశం నాకు ఇస్తే హుజురాబాద్ నియోజకవర్గం రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా మారుస్తానని, నేను మాట ఇస్తే మడుమతిప్పనని ఇచ్చిన మాట కొరకు ప్రాణాలైనా అర్పిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, జమ్మికుంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వెంకట రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

వీణవంక, ప్రభాత వార్త:

తల్లులకు, పిల్లలకు పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం పొందుతారని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్యామల దేవి, ఉప సర్పంచ్ రామగుండం రాజ్ కుమార్ లు అన్నారు. బుధవారం మండలంలోని కొండపాక గ్రామంలో రెండవ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మహా పై తల్లులు, పిల్లలకు అవగాహన కార్యక్రమం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.... పోషణ లోపం లేకుండా పెరుగుదల ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు

# సరిహద్దు జిల్లాల పోలీసు అధికారుల సమన్వయ సమావేశం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.




రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ ఐపిఎస్-డిఐజి ఆదేశాల మేరకు పెద్దపల్లి ఎసిపి ఎడ్ల మహేష్, కరీంనగర్ రూరల్ ఎసిపి కరుణాకర్ రావు, కరీంనగర్ టౌన్ ఎసిపి నరేందర్ ఆధ్వర్యంలో బొంతకుంటపల్లి గెస్ట్‌హౌస్ సుల్తానాబాద్‌ల సబ్ డివిజన్ పోలీసు అధికారులతో తెలంగాణ రాష్ట్రంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఒక ప్రత్యేక ప్రణాళికను రూపొందించడానికి సమావేశమయ్యారు. ఎన్నికల ముందు , ఎన్నికల సమయంలో జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక నిఘా, ఎన్నికల ముందు, ఆ సమయంలో మద్యం, నగదు సరఫరా నియంత్రణ కొరకు చేపట్టాల్సిన చర్యల గురించి చర్చించారు. జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపట్టేలా నిర్ణయాలు తీసుకున్నారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల రవాణా నియంత్రణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రణాళికలు రూపొందించడం జరిగింది. ఈ సమావేశంలో పెద్దపల్లి ఎసిపి ఎడ్ల మహేష్, కరీంనగర్ రూరల్ ఎసిపి కరుణాకర్ రావు, కరీంనగర్ టౌన్ ఎసిపి నరేందర్, పెద్దపల్లి సిఐ అనిల్, సుల్తానాబాద్ సిఐ జగదీష్, కరీంనగర్ రూరల్ సిఐ ప్రదీప్, ఎల్ఎండి సిఐ ఇంద్రసేన రెడ్డి, చొప్పదండి సిఐ రవీందర్‌లతోపాటు సుల్తానాబాద్ ఎస్ఐ విజేందర్, జూలపల్లి ఎస్ఐ వెంకటకృష్ణ, కాల్వశ్రీరాంపూర్ ఎస్ఐ శ్రీనివాస్, పోత్కపల్లి ఎస్ఐ శ్రీధర్, టేకుమట్ల ఎస్. సుధాకర్ పాల్గొన్నారు.

# అందరి వాడిని ఆశీర్వదించండి

**- డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్**

చందుర్తి, ప్రభాతవార్త.

అందరి వాడిని, అందుబాటులో ఉంటున్న స్థానికుడైన తనను అసెంబ్లీ ఎన్నికల్లో ఆదరించి, అసెంబ్లీకి పంపాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి ప్రెస్‌క్లబ్ పాత్రికేయులతో బుధవారం సమావేశం నిర్వహించి, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వేములవాడ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తానని, మద్దతు తెలపాలనికోరారు. ఈ ప్రాంత బిడ్డగా తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. రానున్న 100 రోజులలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టూరిస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థులు వస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. గత నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ ప్రజలలో ఉంటూ ప్రజల కష్ట సుఖాలలో పాల్పంచుకుంటున్నానని తెలిపారు. 14 ఏళ్ల ప్రతి పక్షంలో ఉన్నప్పటికీ అనేక ప్రజా సమస్యలపై పోరాడానని, ఒకసారి అవకాశం ఇచ్చినట్లు ఉంటే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని అన్నారు. గత కాంగ్రెస్ పాలనలో కేవలం ఆరు సంవత్సరాలు మాత్రమే అధికార పక్షంలో ఉన్నప్పుడు ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేశానని, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్ రెడ్డి సహకారంతో చందుర్తి మండలంలో పెద్ద ఎత్తున రిజర్వాయర్‌లు నిర్మించామని గుర్తు చేశారు. చందుర్తి, రుద్రంగిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేశామన్నారు. తాను ఎంపీపీగా, జడ్పీటీసిగా పని చేసి అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. అలాంటిది ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా ఒకసారి అవకాశం ఇస్తే ప్రజలను కడుపులో పెట్టి చూసుకుంటానని అన్నారు. ఎమ్మెల్యే పదవీ కొందరికీ హోదానని, తనకు మాత్రం బాధ్యతని అన్నారు. అధికార పార్టీలో ఉన్న ఎమ్మెల్యే మోత్కురావుపేట రహదారిని 10 సంవత్సరాలలో కూడా పూర్తి చేయకపోవడం శోచనీయమని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే



పాత్రికేయుల సమస్యలు కూడా నెరవేరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, గౌరవ అధ్యక్షులు గొట్టే మనోహర్, గడ్డం తిరుపతి రెడ్డి, పాత్రికేయులు పత్తిపాక నాగరాజు, నక్క యాకుబ్, గణేష్, తిరుమల్, మధు, ఏనుగుల కృష్ణ, రాజూరి విష్ణు, నిశాంత్ తదితరులున్నారు.

## ప్రభావిత గ్రామాలకు పండ్ల మొక్కల పంపిణీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియా వకీలుపల్లి గని రేమేడియేషన్ మేజర్స్‌లో భాగంగా సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో పెంచికల్‌పేట, సింగిరెడ్డిపల్లి, చందనాపూర్, న్యూమారేడుపాక, అల్లూరు గ్రామాలకు మొదటి విడతగా 10వేల పండ్ల మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు జిఎం ఎల్‌వి. సూర్యనారాయణ తెలిపారు. బుధవారం జిఎం కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమానికి జిఎం ఎల్‌వి. సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై పండ్ల మొక్కల పంపిణీ వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం ఆఫీస్‌లో పని చేస్తున్న ఉద్యోగులకు కూడా ఉచితంగా పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్, అధికారుల సంఘం అధ్యక్షులు ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, అల్లూరు కార్పొరేటర్ బాదె అంజలి దేవీ, పెంచికల్‌పేట ఫీల్డ్ అసిస్టెంట్ డి. రాజయ్య, ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి. రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, పర్యావరణ అధికారి సురేష్‌బాబు, ఫారెస్ట్ మేనేజర్ అభిలాష్, సర్వే అధికారి దేశాయి నాయక్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, పర్సనల్ మేనేజర్ అనిల్ కుమార్, డివైపిఎం వేణుగోపాల్, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వదిన వేడుకలు గంభీరావుపేట మండలంలో బుధవారం ఘనంగా జరిగాయి, మండల కేంద్రంలోని ముస్తాఫ నగర్ ప్రాథమిక పాఠశాలలో కృష్ణాష్టమి పురస్కరించుకుని పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు చిన్ని కృష్ణుడు, గోపికల వేశాధారణలు పలువురి అలరించాయి. అనంతరం పాఠశాల ఆవరణలో ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంధ్యాడవు శ్రీనివాస్ మాట్లాడుతూ వేడుకల ద్వారా విద్యార్థులలో సనాతన సాంప్రదా యాలు, సంస్కృతి పట్ల అవగాహన పెరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు ముత్తయ్యగారి నాగరాజు, రాముచంద్రం, రాజ్యలక్ష్మి, లావణ్య, అసినాలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలతో పాటు స్థానిక ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## మత్తడి దూకుతున్న వెంకటాద్రి చెరువు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

మూడు రోజులుగా కురుస్తున్న భారి వర్షాలకు మండలంలోని చెరువులు నిండు కుండలను తలపిస్తున్నాయి. గంభీరావుపేట మండల కేంద్రంలోని వెంకటాద్రి చెరువు పూర్తి స్థాయిలో నిండి మత్తడి దూకుతుంది. ఎగువన కురుస్తున్న భారి వర్షాలకు నిజామాబాద్ జిల్లా మాచారెడ్డి మండలం పల్వంచ వాగు ఉధృతంగా ప్రవహిస్తుండి తద్వారా వచ్చిన వరద నీటితో నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు పరవళ్లు తొక్కుడంతో పాటు వెంకటాద్రి చెరువు పూర్తిస్థాయిలో నిండి అలుగెలుతుంది. చెరువులు నిండ నీటితో కళ కళలాడి అలుగెలుతుండడంతో ప్రాంత రైతులు హర్షిస్తున్నారు.

# పెద్దపల్లి వార్త

## యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి, రామన్నపేట, మల్యాల గ్రామాలకు చెందిన 40 మంది యువకులు బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఆది శ్రీనివాస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చే బాధ్యత యువత పైనే ఉందని అన ఆనరు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మర్రిగడ్డ సర్పంచ్ నేతికుంట జలపతి, నాయకులు పులి సత్యం, గొట్టే ప్రభాకర్, బొజ్జ మల్లేశం, అంచ శ్రీహరి రెడ్డి, దారం రామచంద్రం, బాణాల రవీందర్ రెడ్డి, డిస్ రవి, దేవుడు మల్లేశం, దూది శ్రీనివాస్ రెడ్డి, తిప్పని నర్సయ్య, సంతపూరి బాలకృష్ణ రెడ్డి, మెరుపుల రాజేందర్ గౌడ్, గుంటుక అనిల్, కటుకూరి వెంకటేష్ తదితరులున్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలోని నవత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా చిన్నారులు శ్రీ కృష్ణుడు, గోపిక వేషాధారణలో ఆటపాటలతో ఆలరించారు. పాఠశాల కరస్పాండెంట్ నాగరాజు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల ప్రత్యేకతను గురించి పాఠశాల విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు. అలాగే మల్యాల సాధన ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కూడా ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజేశ్వర రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాయి ప్రగతి లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం బేగంపేట గ్రామం లోని సాయి ప్రగతి విద్యానికేతన్ లో ముందస్తు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు కృష్ణ గోపిక వేషధారణలో ఆటపాటలతో అలరించారు. ఉట్టి కొట్టే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ తిరుపతి రెడ్డి, డైరెక్టర్స్ శ్రీనివాస్, రంజిత్ రెడ్డి, ప్రిన్సిపల్ ప్రశాంతి మరియు ఉపాధ్యాయునులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీని వీడనున్న మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి

**-నేడు పార్టీకి రాజీనామా..భవిష్యత్తు కార్యచరణపై స్పష్టత**

**- తన నివాసంలో అనుచరులతో సమావేశం**



మానకొండూర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 06 : మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర బిఆర్ఎస్ నాయకుడు ఆరేపల్లి మోహన్ బిఆర్ఎస్ పార్టీని వీడనున్నట్లు సమాచారం. మానకొండూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంతో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ అసంతృప్తిగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఆరేపల్లి మోహన్ సామాన్య కార్యకర్త నుండి జాతీయ స్థాయి నాయకుని వరకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు పొందారు. మానకొండూర్ గ్రామ సర్పంచ్, కరీంనగర్ జడ్పీ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జాతీయ నాయకుడిగా 35 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో కొన సాగారు. మానకొండూర్ కాం గ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆరెపల్లి మోహన్ పోటీలో నిలబడగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే రమసయి గెలుపొం దారు. కాంగ్రెస్ పార్టీని వీడి ఆరెపల్లి మోహన్ కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీలో చేరినప్పటి నుండి ఆరెపల్లిల మోహన్ పార్టీలో ఆయన వంతుగా సేవలందించారు. ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ మానకొండూర్ ఎమ్మెల్యే బిఆర్ ఎస్ పార్టీ అభ్య ర్థిగా రమసయి బాలకిషన్ ప్రకటించడంతో బిఆర్ఎస్ పార్టీలపై ఆరెపల్లి మోహన్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ అసహనం కోల్పోయారు. ఆరెపల్లి మోహన్ తన అభిమానులు అనుచరులతో కరీం నగర్ తన నివాసం లో సమావేశం నిర్వహించారు. (నేడు) గురువారం బిఆర్ ఎస్ పార్టీని వీడనున్నట్లు, అలాగు భవిష్యత్ కార్యాచరణపై స్పష్టం చేయనున్నట్లు ఆరెపల్లి మోహన్ తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో నుండి వీడి ఆరెపల్లి మోహన్ బీజేపీ పార్టీలో చేరుతు న్నట్లు సమాచారం.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**-కండువా కప్పి స్వాగతం పలికిన కవ్వంపల్లి**



మానకొండూర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 06 : మానకొండూర్ మండలంలోని సదాశివపల్లి గ్రామంలో నుండి బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో బుధవారం చేరారు. డీసీసీ అధ్యక్షుడు డా.కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో చేరిన మాజీ సర్పంచ్ మాచర్ల తిరుపతి, బిఆర్ఎస్ నాయకుడు ఏనుగు చొక్కారెడ్డి, ఆకుల దేవదాస్, సాదవేణి మల్లయ్య, సత్తయ్య, పత్తెం తిరుపతి, సింగిరెడ్డి మల్లారెడ్డి, ఏనుగు కోటేశ్వర్‌రెడ్డి, జానీ మియా, రజాక్, గఫూర్, బండి పర్శరాం, మహేం దర్, మాచర్ల సంపత్, సింగిరెడ్డి కొండాల్‌రెడ్డి, నాగల్లె నర్సయ్య, మరో 20మంది నాయకులు కంగ్రెస్ పార్టీలో చేరగా కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీలోకి స్వాగతిస్తూ పార్టీ కండువా కప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కలిసిన సదాశివపల్లి గ్రామం గత 4సంవత్సరాల నుండి ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలదని గ్రామంలో కనీస సౌకర్యాలు ఐన వీధి దీపాలు, డ్రైనేజి వ్యవస్థ సరిగ్గా లేవని మున్సిపల్‌లో కలిసినప్పటి నుండి గ్రామాన్ని ఏమాత్రం స్థానిక ఎమ్మెల్యే, కార్పోరేటర్ పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీంద్ర చారి, జిల్లా అధికార ప్రతినిధి రామిడి తిరుపతి, మండల కోఆర్డినేటర్ గసిగంటి సంపత్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ముంజంపల్లిలో నామట్టి-నాదేశం కార్యక్రమం

మానకొండూర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 06 :



మండలంలోని ముంజంపల్లి గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో నామట్టి-నాదేశం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. బీజేపీ నాయకులు ర్యాలీగా ఇంటింటికి తిరుగుతూ మట్టిని సేకరించారు. అనంతరం హనుమాన్ దేవాలయంలో మట్టి ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకట్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి రంగు భాస్కరచారి నియోజకవర్గ ఇంచార్జి గడ్డం నాగరాజు హాజరై మాట్లాడుతూ మట్టిని తల్లిగా దైవంగా పూజించే ఏకైక దేశం భారత దేశం అని కొనియాడారు. భారత ప్రధాని నరేంద్రమోడీ 75వ అమృతోత్సవాలలో భాగంగా భారత స్వాతంత్ర్య సమరయోధులకు, అమర జవాన్ల స్మారకంగా ఢిల్లీలో అమృత వాటికను నిర్మిస్తున్నారని, ఈయొక్క అమృత వాటికకు ప్రతి గ్రామంలో నుండి మట్టిని సేకరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు సిరిసిల్ల చంద్రయ్య, మండల ప్రధాన కార్యదర్శి సొన్నాకుల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు శీలం కుమార్‌యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి సొన్నాకుల శ్రీనివాస్, మండల కార్యదర్శి చొప్పరి అశోక్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు మార్కొండ రమేష్‌పటేల్, బల్ల అంజి, ముంజంపల్లి బూత్ అధ్యక్షుడు పిట్టల నరేష్, కుమార్, పిట్టల అనిల్, అజయ్, సురేష్, సంపత్, మహిళలు పాల్గొన్నారు.

## బిటి రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలి

**-కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని 8వ వార్డులో చేపట్టనున్న బిటి రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా ప్రభుత్వాంను డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని 8వ వార్డులో బిటి రోడ్డు నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన శిలఫలకాన్ని ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ 8వ వార్డు వెల్లుల్లరోడ్ నుంచి 9వ వార్డు , 10వ వార్డుల మీదుగా పోలీస్ స్టేషన్ వరకు బిటి రోడ్డు నిర్మాణం కోసం 2019 నవంబర్1న కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు భూమి పూజ చేసి పనులను ప్రారంభించి సుమారు 4సం.లు గడుస్తున్నప్పటికి రోడ్డు నిర్మాణ పనులు ఇప్పటికి ప్రారంభం కాలేదన్నారు. ఎన్నో రోజులుగా ఇక్కడి ప్రజలు రోడ్డు నిర్మాణం కోసం ఎదురుచూస్తున్నారని కానీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధికి మాత్రం నోచుకోవడం లేదన్నారు. రహదారి సక్రమంగా లేకపోవడంతో గుంతలు గుంతలుగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రోడ్డు నిర్మాణం చేపట్టాలని పాలకుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజల ఇబ్బందులుదృష్టిలో పెట్టుకుని బిటి రోడ్డునిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# చొప్పదండి వార్త



## పౌష్టికాహారంతో పిల్లల ఎదుగుదల

చొప్పదండి ప్రభాతవార్త:



పిల్లలు పౌష్టికాహారాన్నితీసుకుంటే ఎదుగుదల ఉంటుందని ఎంపిపి చిలుక రవీందర్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని గుమ్లాపూర్‌లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పౌష్టికాహార ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులు శ్రీకృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్పిడి సౌజన్య, గంగాధర సిడిపిఒ కస్తూరి, ఏసిడిపిఒ ఎస్. సౌందర్య, సూపర్‌వైజర్ రమాదేవి, పంచాయితి కార్యదర్శి నాగరాజు, అంగన్‌వాడి ఉపాధ్యాయులు విజయ, సుశీల, రాధిక, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో పలువురి చేరిక

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రుక్మాపూర్‌గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ గ్రామానికి చెందిన యాబై మందికి బిఆర్ఎస్ ఖండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై యువత స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని తెలిపారు.

## విద్య సంస్థలలో కృష్ణాష్టమి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంతోపాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో ఉన్న ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సిద్దార్థ ఉన్నత పాఠశాల వీణాధరి విద్యానికేతన్, సెయింట్‌మదర్ థెరిస్సా, గీతా విద్యాలయం, గీర్వాణి విద్యాలయం, అక్షయ పాఠశాల, ఆకాష్ పబ్లిక్ స్కూల్, ఎక్స్‌లెంట్ హై స్కూల్, తదితర పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషాధారణలో పలువురిని ఆకట్టుకున్నారు. ఈకార్యక్రమాలలో సిద్ధార్థ విద్యా సంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి, వీణాధరి కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్, సెయింట్ మదర్ థెరిస్సా కరస్పాండెంట్ ఫాదర్ నాగోతు వినోద్‌కుమార్, గీతా విద్యాలయం కరస్పాండెంట్ గుర్రం ఆనందరెడ్డి,గీర్వాణి విద్యాలయం కరస్పాండెంట్ కొండ గంగయ్య, అక్షయ పాఠశాల కరస్పాండెంట్ తమ్మిడి కనకరాజు, ఆకాష్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ ఒడ్నాల స్వప్న, ఎక్స్‌లెంట్ కరస్పాండెంట్ కునమల్ల దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

## మధుయాస్కీగౌడ్‌పై దుష్ప్రచారం చేస్తే సహించేది లేదు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

నిజామాబాద్ మాజీ ఎంపి మధుయాష్కీపై దుష్ప్రచారం చేస్తే చర్యలు ఉంటాయని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో టీపిసిసి రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎఆర్ అక్తర్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషాలు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ కా ంగ్రెస్ పార్టీ శాసనసభ్యులుగా దరఖాస్తు చేసుకున్నంత మాత్రాన కొందరు మధుయాష్కీపై ఇలాంటి దు ష్ప్రచారం చేయడం తగదన్నారు. ఈ సమావేశంలో ఎన్ఎస్ యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్, నాయకులు ఎండి రాజీ, ముద్దం ప్రశాంత్, రెబ్బస్ మల్లేష్, మణికుమార్, మనీష్, అన్వర్ పాల్గొన్నారు.



# కన్నుల పండువగా కృష్ణాష్టమి వేడుకలు

**- ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు**

**- వేడుకల్లో పాల్గొన్న యాదవ సంఘం నేతలు**





*తంగళపల్లి, ప్రభాతవార్త :*

సిరిసిల్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కమాన్ ఆవరణలో సిరిసిల్ల పట్టణ, జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఇందులో యాదవ సంఘం రాష్ట్ర నాయకులు, మార్క్ఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్య యాదవ్, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు వీరవేని మల్లేశం యాదవ్, నవీన్ యాదవ్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్, యాదవ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు జెగాని మల్లేశం యాదవ్‌లు ముఖ్య అతిథిగా హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కృష్ణాష్టమి వేడుకల్లో విద్యార్థులు గోపికలు, కృష్ణుని వేషధారణలతో ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో లడ్డూ వేలం నిర్వహించగా 11 వేల రూపాయలకు ఆసరి మల్లేశం దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘు: రాష్ట్ర నాయకులు, మార్క్ఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్య యాదవ్, యాదవ సంఘం రాష్టట నాయకులు వీరవేని మల్లేశం యాదవ్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్, యాదవ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు జెగాని మల్లేశం యాదవ్, జిల్లా యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి సంతోష్ యాదవ్, యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గోద యాదగిరి యాదవ్, తంగళపల్లి మండల యాదవ సంఘు: అధ్యక్షుడు గోగు మల్లేశం యాదవ్, జిల్లా నాయకులు బొబ్బల మల్లేశం యాదవ్, నవీన్ యాదవ్, రాజలింగం యాదవ్, రాములు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, వెంకన్న యాదవ్, చంటి యాదవ్, మహేష్ యాదవ్, తిరుపతి యాదవ్, దేవేందర్ యాదవ్, అరకుటి మహేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ నాయకులు సత్యనారాయణ, శ్రీనివాస్ యాదవ్, శరత్, లచ్చయ్య, కొమురయ్య యాదవ సంఘం నాయకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

*వేములవాడ ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో బుధవారం వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు గావించారు. రాజరాజేశ్వరస్వామి అనుబంధమైన వైష్ణవ ఆలయాల్లో పంచోపనిషత్తులు ద్వారా ఆబిషేకాలు పరివార దేవతర్చానలు చేశారు. శ్రీ బీమేశ్వరస్వామి ఆలయంలో ప్రదోష పూజ నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి కళ్యాణ మండపంలో డోలోత్సవం జరిపారు. కృష్ణాష్టమి సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల రద్దీతో



క్యూలైన్లన్నీ నిండిపోయాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు దర్శనాలు కల్పించారు.

## పోషకాహార విలువలపై అవగాహన

**గర్భిణీలకు శ్రీమంతం చిన్నారులకు అన్నప్రాసన**

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



పోషకాహారలతో కూడిన ఆహారం తీసుకున్నట్లయితే ప్రతీ గర్భిణీ స్త్రీలు ఆరోగ్యవంతంగా ఉండి, పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యవంతంగా ఉంటారని ఐసీడీఎస్ పద్మజ అన్నారు. పోషణా మాసం కార్యక్రమంలో భాగంగా బుధవారం గంభీరావుపేట మండలం దేశాయిపేట గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీలు, బాలంతలు ప్రతీరోజు అంగన్‌వాడి కేంద్రానికి వచ్చి వారు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలు ప్రతీ రోజు పోషకాహార విలువలు కల్గిన ఆకుకూరలు, పండ్లు, గ్రుడ్లు, చేపలు, పప్పుదినుసులు, చిరుధాన్యాలు తీసుకోవాలని సూచించారు. పోషకాహార లోపంతో కలిగే రక్తహీనత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూడెల్లి చంద్రకళ, వార్డు సభ్యులు శ్రీమతి, అంగన్‌వాడి టీచరు శంకరమ్మలతో పాటు గర్భిణీ స్త్రీలు, బాలంతలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

కృష్ణాష్టమి పురస్కరించుకొని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు కృష్ణుడు గోపిక వేషధారణలో అందర్ని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉట్టి కొట్టడం ఆకర్షణగా నిలిచింది. తదుపరి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రిన్సిపల్ సచిన్, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని పలు ప్రాంతాల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## రైతు సంఘాలు బలోపేతం కావాలి

**... ప్రాజెక్టు మేనేజర్ విట్టల్‌రావు**

*జైనూర్ ,ప్రభాతవార్త :*



రైతు సంఘాల ద్వారా రైతులు ఆర్థిక బలోపేతం కావాలని సీసీడీ ప్రెసిడెంట్ కుమ్ర విట్టల్ రావు అన్నారు. బుధవారం జైనూర్ మండలంలోని డలోలి, రాసిమట్ట గ్రామ పంచాయతీలలోని రైతులకు ప్రజా మిత్ర సమైక్య ఆద్వర్యంలో రైతులకు స్ప్రికర్లు, టార్పిండ్లు పంపిణి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సమైక్య ద్వారా రైతు సంఘాల ఆర్థిక బలోపేతం కావాలని ఆయన కోరారు. వ్యవసాయ రంగంపై రైతులు దృష్టిసారించాలని ప్రభుత్వపరంగా అందే ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మా రైతు సంఘాల ద్వారా రైతులు పండించే ధాన్యం సోయా, కొనుగోలు చేసి ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దబోలి సర్పంచ్ మెస్రం నాగోరావు, ప్రజా మిత్రపాల వర్గ సభ్యులు సూర్యభన్, సీసీడి ఉద్యోగులు నగేష్, అశోక్, రైతులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## వాణి విద్యాలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

*వేములవాడటౌన్, ప్రభాతవార్త :*




వేములవాడ పట్టణంలోని వాణీ విద్యాలయం హైస్కూల్‌లో శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు గోపిక, కృష్ణుల వేషధారణలతో చేసిన సంప్రదాయ నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ రాము మాట్లాడుతూ కృష్ణాష్టమి వేడుకలను విద్యార్థినీ విద్యార్థుల వేషధారణలు, నృత్యాలతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అనంతరెడ్డి, పిల్లి మహేష్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సూర్య స్టే ఫార్క్‌ను సందర్శించిన ఏనుగు మనోహర్‌రెడ్డి

*వేములవాడటౌన్, ప్రభాతవార్త :*



వేములవాడ పట్టణంలోని భీమేశ్వర గార్డెన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సూర్య స్టే ఫార్క్‌ను బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణతో కలిసి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి సందర్శించారు. వారివెంట కౌన్సిలర్ నరాల శేఖర్, కోఆప్షన్ సభ్యులు కట్కూరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## బిజెపి పార్టీ టికెట్ కోసం ఎర్రం మహేష్ దరఖాస్తు

*వేములవాడటౌన్, ప్రభాతవార్త :*



వేములవాడ నియోజకవర్గ బిజెపి పార్టీ టికెట్ కోసం ఎర్రం మహేష్ దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు పత్రాన్ని బిజెపి పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గ సమస్యలు, ముంపు గ్రామాల సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తానన్నారు. వేములవాడ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేస్తామన్నారు. వారివెంట బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, నాయకులు ముప్పిడి శ్రీనివాస్, గడ్డమీది శ్రీనివాస్, చారి, హరీష్, శివ, తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

మంథని - ప్రభాతవార్త

మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సెప్టెంబర్ నెలలో దశలవారిగా పోరాటాలు నిర్వహిస్తున్నామని దానిలో భాగంగానే మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందించటం జరిగిందన్నారు. మున్సిపల్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఇస్తున్నట్లుగా కనీసవేతనం రూ.21వేలు చెల్లించాలని, విధినిరా ్వహణలో మరణించిన కార్మికులకు రూ.25లక్షల ప్రమాదభీమా చెల్లించాలన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనంచెల్లించాలన్నారు. అదేవిధంగా స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు గాడిపెల్లి మల్లేష్, చిప్పకుర్తి చందు, సింగారపు గట్టయ ్య, ఎడ్ల రాజయ్య, బాగ్య, స్వరూప, కవిత తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలు

మంథని - ప్రభాతవార్త

కృష్ణాష్టమి వేడుకలను మంథనిలో బుధవారం భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక మంత్రకూట రాధాసమేత గోపిజన వల్లభ, శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయాలను భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులకు కృష్ణుని వేషధారణ, గోపిక వేషధారణలతో అలంకరించారు. విశ్వబ్రాహ్మణ వీధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో-4లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు కృష్ణుని వేషధారణతో పాటు గోపికల వేషధారణలతో అలరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వడీ టీచర్ ఉదయశ్రీతో పాటు చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.



# భవనకార్మికులు నేర్చుకున్నవిద్య ద్వార ఉపాధి పొందాలి

## నాగారం సర్పంచ్ మల్లేష్

మంథని రూరల్ - ప్రభాతవార్త

భవన కార్మికులు గత 15రోజుల నుండి భవన నిర్మాణ రంగం పైన శిక్షకులతో శిక్షణ పొందిన వారు నేర్చు పనితనంలో ఉపాదిమార్గాలు చూసుకోవాలని నాగారం సర ్పంచ్ బూడిద మల్లేష్ అన్నారు. బుధవారం మండలంలోని నాగారం గ్రామంలోని రైతువేదికలో నేషనల్ అకాడమి ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ వారి ఆధ్వర్యంలో 15రోజుల పాటు శిక్షణ పొందిన భవనకార్మికుల వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్యఅథితిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కార్మికులు తమ గ్రామంలో శిక్షణ పొందటం ఎంతో సంతోషకరమన్నారు. కార్మికులు నేర్చుకున్న విద్యద్వార ఉపాధి అవకాశాలు చూసుకోవాలన్నారు. ఎన్ఏసి ద్వార శిక్షణ పొందిన కార్మికులు దేశ విదేశాల్లో మంచి వేతనాలతో పనిచేస్తున్నారని ఆయన అన్నారు. ఈ ససదర్బంగా శిక్షకుడు మల్లేశం మాట్లాడుతూ భవననిర్మాణ కార్మికుల కోసం అదేవిధంగా మహిళలకు కుట్టుశిక్షణ కోసం నాగారం గ్రామంలో తమకు రైతువేదికను ఇచ్చిన సర్పంచ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నాగారం గ్రామంలో అహ్లాద వాతావర్ణంలో శిక్షన పూర్తి చేయటం జరిగిందన్నారు. ఈ సందర్బంగా ఎన్ఏసి శిక్షకులు శిక్షణ పొందిన కార్మికులు సర్పంచ్ మల్లేష్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఏసి ట్రైనర్ సునిత, కార్యదర్శి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# చెరువును తలపిస్తున్న గద్దలపల్లి గ్రామ రోడ్లు

## డ్రైనేజీలు లేక ప్రజలకు తప్పని తిప్పలు

మంథని రూరల్ - ప్రభాతవార్త

మండలంలోని గద్దలపల్లి గ్రామపంచాయతీలో డ్రైనేజీ కాలువలు లేకపోవటంతో వర్షపు నీరు రోడ్లపైన నిలిచిపోవటంతో రోడ్లు చిన్నపాటి చెరువులను తలపిస్తున్నాయి. గ్రామంలో రోడ్డుకు ఇరువైపుల డ్రైనేజీ సౌకర్యం లేకపోవటంతో వర్షంపడిన నీరు అదేవిధంగా గ్రామంలోని మురుగునీరు రోడ్లపైన నిలిచిపోవటంతో గ్రామంలో దుర్వాస వెదజల్లటంతో పాటు దోమల బెదద పెరిగిపోతుంది. దీనితో గ్రామస్థులు రోగాల బారిన పడి అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయంపైన గ్రామపంచాయతీ పాలక వర్గానికి ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవటం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. చిన్న వర్షం పడితే రోడ్లన్ని చెరువులను తలపిస్తున్నాయి ఈ సమయంలో ప్రమాదాలు కూడ జరుగుతున్నాయని గ్రామస్థులు తెలిపారు. వర్షాకాలంలో గ్రామంలో ఎక్కడపడితే అక్కడ నీరు నిల్వ ఉండటంతో దోమల బెదదతో ప్రజలు సీజనల్ వ్యాధులక గురవుతున్నారని వారు పేర్కొన్నారు. అదేవిధంగా ఈ రోడ్డువెంట ప్రజలు నడవటానికి చాలా ఇవ్వందులు పడాల్సి వస్తుంది అదేవిధంగా వాహనదారులు సైతం అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైన గ్రామపంచాయితీ పాలకవర్గం పట్టించుకోని రోడ్డుకు ఇరువైపుల డ్రైనేజీ నిర్మాణం చేపట్టి గ్రామంలో రోడ్లపైకి మురదనీరు రాకుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలుపాలి

పెగడపల్లి - ప్రభాతవార్త :

వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఎంఎస్పి జిల్లా ఇంచార్జ్ దుమాల గంగారాం అన్నారు. పెగడపల్లి మండల కేంద్రంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు బుధవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిల్లు ప్రవేశ పెట్టనిచో కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రవేటు బిల్లు ప్రవేశపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిస్ నాయకులు సురుగు శ్రీను, చిలుముల లక్ష్మణ్, బెజ్జంకి సతీష్, ముల్కల శ్రీనివాస్, అరికెళ్ల సంతోష్, దీకొండ మహేంధర్, శ్రీరాం అంజయ్య, కాంగ్రెస్ నాయకులు బుర్ర రాములుగౌడ్, కడారి తిరుపతి, సంది మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.



# మంథని వార్త

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

రుద్రంగి, ప్రభాత వార్త:



రుద్రంగి మండలంలో శ్రీకృష్ణ జన్మాష్టమి ముందస్తు వేడుకలు బుధవారం ఘనంగా ఉట్టి కొడుతూ చిన్నారులు నిర్వహించారు. మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో పాఠశాల నిర్వహకులు ఏర్పాటు చేసిన ఉట్టికొట్టే కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణల్లో అలంకరించారు. కృష్ణజన్మష్టామి సందర్భంగా ఉట్ల పండుగ వేడుకను ప్రతి సంవత్సరం పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కనుమరుగౌతున్న మన దేశ సాంప్రదాయ, సంస్కృతులను నేటి తరం విద్యార్థులకు తెలియజేయడానికి ఈ వేడుకలు నిర్వహించామని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, ప్రిన్సిపాల్ హరినాథ్, రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్యాంకు పనులను వేగవంతం చేయాలి

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న కెడిసిసిబి బ్యాంక్ పనులను వేగవంతం చేయాలని కెడిసిసిబి డైరెక్టర్ ఉచ్చిడి మోహన్ రెడ్డి, కెడిసిసిబి జిల్లా మెనేజర్ హనుమంత రావులు అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో బ్యాంక్ పనులను చందుర్తి సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వారం, పది రోజుల్లో పనులు పూర్తి చేసి, బ్యాంక్‌ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి కెడిసిసి బ్యాంక్ మెనేజర్ రమేష్, చందుర్తి సింగల్ విండో సిఈవో గంగారెడ్డి, మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య తదితరులున్నారు.

## సతీసమేతంగా సత్యనారాయణ వ్రతం నిర్వహించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని దుర్గానగర్‌లోని డిసిసి అధ్యక్షులు, రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ స్వగృహంలో లోక కళ్యాణార్థం నియోజక వర్గ ప్రజలకు ఆయురారోగ్యాలు సిద్ధించాలని, సుఖ సంతోషాలతో విలసిల్లాలని సతీసమేతంగా సత్య నారాయణ వ్రత పూజా కార్యక్రమాన్ని నిర ్వహి ంచు కు న్నారు. అనంతరం సత్య నారా యణ వ్రత పూజా కార్యక్రమానికి విచ్చేసిన ఆడపడుచులకు, భకు ్తలకు తీర్థ ప్రసాదాలు అంద జేశారు. కార్యక్రమంలో స్థానిక మహిళ ఆడపడుచులతోపాటు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాల్లు, ప్రధాన నాయకులతోపాటు కార్యకర్తలు తదితరులున్నారు.



# అయ్యప్ప ఆలయంలో అన్నదానన సత్రం నిర్మాణం

### రూ.30లక్షల నిధులతో భూమి పూజ చేసిన ఎమ్మెల్యే చందర్

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

గోదావరిఖని ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన అయ్యప్ప ఆలయ దేవాలయంలో అన్నదానం సత్రం నిర్మాణం కోసం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ భూమి పూజ నిర్వహించారు. రూ.30లక్షలు కేటాయించి తాత్కాలికంగా ఉన్న స్థలంలో పక్కా భవనం నిర్మాణం చేయడానికి ఆలయంలోని అయ్యప్ప భక్తుల ప్రతిపాదన కోసం ముప్పై లక్షల రూపాయలు ఎమ్మెల్యే కేటాయించారు. క్రమశిక్షణ, సత్ప్రవర్తన గల జీవితంతోనే సమాజంలో ఉన్నతమైన స్థానం, గుర్తింపు వస్తుందని రామగుండం ఎమె ్మల్యే చందర్ అన్నారు. బుధవారం స్థానిక శ్రీ కోదండ రామాలయంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదాన సత్ర భవనం, భూమి పూజా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై, భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీక్షాపరులకు అన్నదాన సత్ర భవనం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అయ్యప్ప దీక్షాపరులకు ఆలయంలో బిక్ష చేసే సమయంలో సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ తరుణంలో రూ.30లక్షల డిఎంఎఫ్‌టి నిధులతో ఈ సత్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. మాల దీక్షాపరులు సమాజ సంక్షేమానికి కృషి చేస్తారే తప్పా, చెడు పనులను ఎట్టి పరిస్థితుల్లో చేయరని అన్నారు. దీక్ష తీసుకున్న తరువాత ఎటువంటి తప్పులకు తావివ్వకుండా సమాజ శ్రేయస్సు కోసం ముందుకు సాగుతారని అన్నారు. భక్తి భావంతోపాటు సమాజ సేవ ధృక్పథం



పెంపొందుతుందని అన్నారు. రామగుండం నియోజక వర్గంలో ఎవరూ కూడా ఆకలితో అలమటించకూడదని ఉద్దేశ్యంతోనే 365 రోజుల పాటు అన్నదాన కార్యక్రమం రూపకల్పన చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్, మున్సిపల్ కమీషనర్ నాగేశ్వర రావు, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు అడ్డాల గట్టయ్య, అడ్డాల స్వరూప రామస్వామి, బాలరాజ్‌కుమార్, అయ్యప్ప కమిటీ చైర్మన్ గుమ్మడి కుమారస్వామి, నాయకులు నారాయణదాసు మారుతి, జెవి రాజు, నూతి తిరుపతి, ముక్కెర రాజేశం, చల్ల రవీందర్ రెడ్డి, దొమ్మేటి వాసు, చిప్ప రాజేష్, మాటేటి కుమార్, రెడ్డి భాస్కర్ తదితరులున్నారు.

# స్వర్ణకారుల నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన రాజ్‌ఠాకూర్

### సమస్యల సాధనకు జరిగే పోరాటాలకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్ధతు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

గోదావరిఖని ప్రాంతంలోని స్వర్ణకారుల ఎంతో కాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం కోసం స్వర్ణకారులు బంద్ పాటించి నిరాహార దీక్ష చేపట్టారు. ప్రధాన చౌరస్తా కూడలి గోదావరిఖనిలో స్వర్ణకారులు సంవత్సరాల నుంచి ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను గత పాలకుల నిర్లక్ష్యపు నీడలో కలత చెంది కోట్లాడి సాధించుకున్న తెలంగాణలో ఇకనైనా మా బతుకులు మారుతాయని స్వర్ణకారులైమ మాకు మంచి రోజులు వస్తాయని ఎన్నో రోజులుగా కలలు కంటున్నమే తప్పితే మా సమస్యలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి గానీ ఎక్కడ కూడా మా సమస్యలకు పరిష్కారం జరిగిన పాపాన గత పాలకులుగాని, ఇప్పుడున్న పాలకులు కూడా ఎక్కడ పట్టించుకున్న పాపాన పోలేదని, కోట్లాది సాధించుకున్న తెలంగాణలో ఎక్కడ వేసి గొంగళి అక్కడే ఉన్నట్లు ఇప్పుడు బంగారు తెలంగాణ అని చెప్పుకుంటున్నారే తప్పితే అవన్నీ వట్టి మాటలేనని, బంగారు ఆభరణాలు తయారు చేసేది మేమే వాటికి మెరుగులు దిద్దేది కూడా మేమే అయినా మా బ్రతుకులు ఇంకా బూడిద బ్రతుకులు గానే మిగిలాయని, మరి బంగారు తెలంగాణ అని చెప్పుకుంటున్న ప్రస్తుత పాలకులకు బంగారు ఆభరణాలు చేసే చేసే మేము మీ కళ్లకు కట్బడట్లేదా మా సమస్యలతో ఆక్రందనతో రోధిస్తూ ఉంటే కనీసం వినపడట్లేదా అని ఇవ్వాళ్ల మిమ్మల్ని ప్రశ్నిస్తా ఉన్నామని, ఈ సందర్భంగా తీవ్రమైన ఆవేదన వ్యక్తం చేస్తూ స్వర్ణకారుల సమాక్య సంఘం ఆధ్వర్యంలో బంధు పిలుపును ఇచ్చి నిరాహార



దీక్షను చేపట్టడం జరిగింది. ఈ నిరాహార దీక్ష కార్యక్రమానికి హాజరై డిసిసి అధ్యక్షులు, రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సంఘీభావంగా మద్ధతు తెలుపుతూ బుధవారం చేపట్టిన స్వర్ణకారుల నిరాహార దీక్ష న్యాయమైన వారి సమస్యలను కళ్లకు కట్టే సందర్భంలో బంధు పిలుపు ఇవ్వడం జరిగిందని, అలాగే వారి సమస్యలు కూడా ఎన్నో సంవత్సరాల నుంచి గత పాలకుల నుంచి నేటి పాలకు వరకు అలాగే మిన్నకొండిపోయినాయని, ఖచ్చితంగా త్వరలో జరుగబోయే ఎన్నికలలో తాము అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత స్వర్ణకారుల సమస్యలను తీర్చేందుకు పూర్తి నిబద్ధతతో ఉన్నామని, నేటి స్వర్ణకారుల నిరాహార దీక్షకు పూర్తి స్థాయిలో మద్ధతు ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల సమైక్య సంఘం నాయకులతోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# సింగరేణి ఉద్యోగానికి రాజీనామా

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన ఒక యువ నాయకుడు సీనియర్ ఐపిఎస్ అధికారి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌ను ఆదర్శంగా తీసుకొని, ఆయన ఏకంగా సింగరేణి ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఇక నుంచి తాను పూర్తి సమయం క్రియాశీల రాజకీయాలకు కేటాయించనున్నట్లు అంబటి నరేష్ అనే కార్మిక నాయకుడు ప్రకటించారు. త్వరలోనే తాను బహుజన బిడ్డగా తాను బహుజన సమాజ్ పార్టీ లో సభ్యత్వం తీసుకుంటానని తెలిపారు. రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం జనభా ఉన్న బహుజనులను ఐక్యం చేయడానికి ప్రయత్నం చేస్తానని ఆయన అన్నారు. సింగరేణి సంస్థలో తనకు వారసత్వంగా వచ్చిన ఉద్యోగానికి మంగళవారం రాజీనామా చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్‌పి) అధినేత ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ త్యాగాన్ని, ఆలోచన విధానాన్ని స్పూర్తిగా తీసుకొని సింగరేణి కార్మిక నాయకుడు అంబటి నరేష్ తన సింగరేణి ఉద్యోగానికి బుధవారం రాజీనామా చేసినట్లు తెలిపారు. తన రాజీనామా పత్రాన్ని సంబంధిత సింగరేణి ఉన్నతాధికారి ఆర్జీ 3 జిఎంకు తన రాజీనామా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన బలహీన వర్గాల పక్షాన నిరంతరం పోరాడుతున్న వారి సంకల్పానికి వెన్నుదన్నుగా నేటి యువతరం ఆకర్షితులు అవుతున్నారని ఆర్ఎస్.ప్రవీణ్



కుమార్ నాయకత్వాన సాధించే బహుజన రాజ్యాధికారం వల్లనే సమస్త తెలంగాణ రాష్ట్రం దోపిడీ పాలన నుంచి విముక్తి అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే తన అనుచర బృందంతో బిఎస్‌పి పార్టీలోకి చేరుతున్నట్లు ఆయన ప్రకటించారు.

# ధర్మపురి వార్త

## హిమ్మత్ నగర్ వాసికి డాక్టరేట్

*వీణవంక, ప్రభాత వార్త:*



వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన గెల్లు లక్ష్మి మల్లయ్య యాదవ్ దంపతుల చిన్న కుమారుడు గెల్లు అశోక్ యాదవ్ ఉస్మానియా యూనివర్సిటీ లో పర్యావరణ శాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.శశికల పర్యవేక్షణలో ఇంపాక్ట్ ఆఫ్ మున్సిపల్ సాలిడ్ వేస్ట్ ఆన్ ద గ్రౌండ్ వాటర్ క్వాలిటీ అట్ రాంపూర్ ఏరియా, వరంగల్ అర్బన్ డిస్ట్రిక్ట్, తెలంగాణ స్టేట్ అనే అంశంపై చేసిన పరిశోధన గ్రంథాన్ని పరిశీలించిన యూనివర్సిటీ అధికారులు డాక్టరేట్ ప్రదానం చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు అద్యాపకులు, విద్యార్ధులు అభినందనలు తెలిపారు.

## ఇన్సూరెన్స్ చేయండి.... ధీమాగా ఉండండి

*ఓదెల, ప్రభాత వార్త:*



ఇన్సూరెన్స్ చేయండి.... ధీమాగా ఉండండి అని ఆర్ఎం లక్ష్మణ్ రావు తెలిపారు. ఓదెల మండల కేంద్రంలోని లక్ష్మిప్రసన్న గార్డెన్ లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ చెక్కు అందజేసే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రీజనల్ మేనేజర్ సిహెచ్ లక్ష్మణ రావు హజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి కుటుంబం ప్రతి వ్యక్తి సంపాదనలో 100 శాతం అందులో నుండి 25 శాతం డబ్బులు పొదుపు చేయాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో ఎన్నో రకాల ఇన్సూరెన్స్ స్కీములు ఉన్నాయని ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, జనరల్ ఇన్సూరెన్స్, స్కీములు ఉన్నాయని ఓదెల గ్రామానికి చెందిన వంగ రాజమల్లు ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ చేయగా అతను మరణించడంతో వారి కుటుంబ సభ్యులైన భార్య రాజకుమారి కుమారుడు అనిల్ కు 5 లక్షల 50వేల రూపాయల చెక్కును అందజేశారు. ప్రతి ఒక్కరు బ్యాంక్ లో ఇన్సూరెన్స్ చేసి ధీమాగా ఉండాలని ఒక సంవత్సరానికి ఒక వెయ్యి రూపాయల ఇన్సూరెన్స్ కడితే ప్రమాదవశాత్తు మరణిస్తే 20 లక్షల భీమా వర్తిస్తుందని వారన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫీ 99 వేల 999 అయ్యిందని అదే విధంగా ఒక లక్ష అలాగే ఒక లక్ష పైన లోను తీసుకున్న ప్రతి ఒక్క రైతుకు సెప్టెంబర్ నెల ఆఖరు వరకు ఒక లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం చెప్పిందని, కాబట్టి బ్యాంక్ లో క్రాప్ లోను తీసుకున్న రైతులు రెన్యూవల్ చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో రైతులకు మ్యాట్ గేజి లోన్ సౌకర్యం గతంలో పదిమంది ఉన్న మహిళా గ్రూపులకు 50వేల లోను ఇచ్చేవారు ఇప్పుడు మహిళా గ్రూప్ కు 20 లక్షల లోను ఇస్తున్నామని మహిళల పైన పూర్తి నమ్మకంఉండడంతో పెద్ద మొత్తంలో లోను ఇవ్వడం జరుగుతుందని అటల్ పెన్షన్ యోజన ఈ స్కీమ్ 18 నుండి 40 సంవత్సరాల వయసు వారు పొదుపు చేస్తే 60 సంవత్సరముల నిండిన తర్వాత ఒక్క వెయ్యి నుండి 5 వేల వరకు ప్రతినెల పెన్షన్ వస్తుందని ఏటిఎం తీసుకున్న వ్యక్తి ప్రతినెల పెన్షన్ వస్తుందని ఏటిఎం తీసుకున్న వ్యక్తి ప్రతి నెలలో ఒక్కరోజు ఏటిఎం ను వినియోగించడం ద్వారా రెండు లక్షల ఇన్సూరెన్స్ ఉంటుందని ఇన్సూరెన్స్ స్కీములు ప్రజలకు అవగాహన కల్పించి చేర్పించే బాధ్యత బ్యాంక్ సిబ్బంది రాముకు పూర్తి బాధ్యత అప్పగిస్తూ మీరు అభివృద్ధి చెంది బ్యాంకులు అభివృద్ధి పరచాలని వారన్నారు. మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, బ్రాంచ్ మేనేజర్ రాపాక సురేంద్ర, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఏరియా మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఉప సర్పంచ్ తీర్థాల కుమార్, గ్రామంలోని నాయకులు, రైతులు, మహిళా గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు అన్నది భ్రమ

- మజ్లిస్‌తో అంటకాగుతున్న పార్టీతో పొత్తు ఎలా పెట్టుకుంటాం ..?
- నేను ఏ స్థానంలో పోటీలో అధిష్ఠానం నిర్ణయిస్తుంది
- బిజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్



**కరీంనగర్, ప్రభాతవార్త :** రాబోయే ఎన్నికలల్లోనే కాదు .. ఆ తరువాత కూడా బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. మజ్లిస్ పార్టీతో అంటకాగుతున్న బీఆర్ఎస్‌తో పొత్తు ఎలా సాధ్యమని, ఆ ఆలోచనకే తావు లేదని ఉద్ఘాటించారు. తాను ఎమ్మెల్యేగా పోటీ చేయాలా .. లేదా ఎంపీగా పోటీ చేయాలా ..? అన్నది పార్టీ జాతీయ నాయకత్వం నిర్ణయిస్తుందన్నారు. అధిష్టానం నిర్ణయమే శిరోధార్యమని చెప్పారు. అమెరికాలో పర్యటిస్తున్న బండి సంజయ్‌కుమార్ నార్త్ కరోలినాలోని చార్లోటేలోని హిందూ సెంటర్‌లో ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ ర్యాలీలో పార్టీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్, కార్యదర్శి బొమ్మ జయశ్రీ సోషల్ మీడియా మాజీ కన్వీనర్ వెంకటరమణ, ఆఫ్‌బిజేపీ టీం సభ్యులు అరవింద్‌మోదీని, ఆనంద్‌జైన్, శ్రీకుమార్ వేల్పుల, శ్యాంసుందర్‌పడమటి, సుభాష్, దిలీప్‌రెడ్డి, నీఖేత్‌సాయిని తదితరులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం బండి సంజయ్ ప్రసంగించారు. ప్రవాస భారతీయులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానలిచ్చారు. కుటుంబపాలనలో ఉన్నప్పుడు దేశం అన్ని రంగాల్లో దిగజారింది. అన్నింటా అవినీతి .. జబాబుదారీతనం ముచ్చుకైనా కనిపించలేదు .. అంతా దాపరికం .. దళారీలు .. పైరవీలు .. కోటరీ .. ఇవే నడిచేవి .. ఒక్క కుటుంబం కోసమే ప్రజలు అన్నట్టు అప్పటి పాలకులు వ్యవహరించే వారని, ప్రధానమంత్రి నరేంద్రమోడీ హయాంలో అవినీతిరహిత పాలన కొనసాగుతుంది. కనీసం అవినీతి ఆరోపణలు చేసే సాహసం కూడా చేయలేని పరిస్థితి నెలకొందని, వ్యవస్థలో జబాబుదారీతనం .. పారదర్శకత .. 140 కోట్ల భారతీయులే తన కుటుంబంగా భావించి సెలవు తీసుకోకుండా .. రోజుకు 18 గంటలు కష్టపడుతున్న నాయకుడు మోదీ .. 80 కోట్ల మంది పేదలకు గరీబ్ కళ్యాణ్ యోజన కింద ఉచితంగా ఆహార ధాన్యాలు అందుతున్నాయి. జల్ జీవన్ మిషన్ కింద ఇంటింటికీ నల్లా నీళ్ళు .. అవాస్ యోజన కింద పేదల సొంతింటి కల సాకారమవుతుంది. కరోనా వేళ అగ్రరాజ్యాలు సైతం అతలాకుతలమై .. ఆర్థిక పరిస్థితి దిగజారితే .. అపదలోను అవకాశాలు వెతికిన ప్రధానమంత్రి ఆత్మనిర్భర్ భారత్ పథకానికి శ్రీకారం చుట్టారు. అప్పుడు దేశాలపై ఆధారపడిన దుస్థితి నుంచి నేడు అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి దిశగా వేగంగా దూసుకెళ్తోంది. సబ్ కా సాథ్ .. సబ్ కా వికాస్ నినాదంతో పాలన ప్రారంభించిన ప్రధాని .. ఇప్పుడు సబ్ కా విశ్వాస్ సబ్ ప్రయాస్ జోడించి ప్రజల కేంద్రకంగా పాలన కొనసాగిస్తున్నారు. ఆర్థిక ప్రగతిలో 10వ స్థానంలో ఉన్న భారత్‌ను 5వ స్థానానికి తీసుకొచ్చారు. 2047 నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్ దేశంగా భారత్‌ను తీర్చిదిద్దబోతున్నారు. భారత్‌లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రపంచమే అబ్బురపడుతోందని, మోదీ చేస్తున్న అభివృద్ధిలో ప్రవాస భారతీయులంతా భాగస్వాములు కావాలని కోరుతున్నా .. అందుకోసం ఇండియాలో పెట్టుబడులు పెట్టండి .. దేశం కోసం నిరంతరం పాటుపడుతున్న మోడీ సర్కార్‌ను మళ్ళీ గెలిపించాల్సి న బాధ్యత మనందరిపైనా ఉంది .. అందుకోసం మీరంతా రాబోయే ఎన్నికల్లో మోదీ తరుపున ప్రచారం చేయాలని కోరుతున్నానని ఆకాంక్షించారు.

# స్వశక్తి సంఘాల సహకారంతో ఇంటింటా అవగాహన

- పెద్దపల్లి అదనపు కలెక్టర్ అరుణ శ్రీ



**గోదావరిఖని, ప్రభాతవార్త** అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని, ఓటు హక్కు వినియోగించుకునేలా స్వశక్తి సంఘాల సహకారంతో ఇంటింటా అవగాహన కల్పించాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ కోరారు. సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యూకేషన్ అండ్ ఎలెక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) కార్యక్రమంలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం మెప్మా ఆర్‌పిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్వశక్తి మహిళా సంఘాల సభ్యులతో ఆర్‌పిలు వెంటనే సమావేశం ఏర్పాటు చేసి ఓటు నమోదు చేసుకోవడం, ఓటు వినియోగం ప్రాధాన్యత గురించి వివరించాలని అన్నారు. బూత్ లెవెల్ అధికారుల సమన్వయంతో ఓటు నమోదు, సవరణల దరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. కొత్త ఓటు నమోదుకు ఫారం 6 పూరించి, ఫోటో, ఆధార్, ఎస్ఎస్‌సి ధ్రువీకరణ పత్రం జిరాక్స్ ప్రతులను సేకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ సిహెచ్.నాగేశ్వర్, తహశీల్దార్ కుమారస్వామి, మెప్మా డిఎంసి రజనీ, రామగుండం పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు నూనె లతా మోహన్, మెప్మా టిఎంసి శ్వేత, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, ఆర్‌పిలు పాల్గొన్నారు.

**పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నద్ధం కావాలి..:** పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నద్ధం కావాలని అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు. బుధవారం రామగుండంలోని ఎన్టీపీసీ మిలినీయం హాల్‌లో ఎన్నికల నిర్వహణ సన్నద్ధ కార్యక్రమంపై పోలీసు, రెవెన్యూ, ఎక్సైజ్ శాఖ సెక్టార్ అధికారులతోనిర్వహించి సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి తగిన ఏర్పాట్లు చేయాలని, అధికారులు ఎన్నికల విధులపై స్పష్టత కలిగి ఉండాలని, ఫెయిర్ అండ్ ఫ్రీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గోదావరిఖని ఎసిపి తులా శ్రీనివాస రావు, రామగుండం తహశీల్దార్ జి.కుమార స్వామితోపాటు తదితరులున్నారు.

# నీళ్లలో చదువులు

- అవస్థలు పడుతున్న విద్యార్థులు - పల్లిమక్త ప్రభుత్వ పాఠశాలలోకి వరద నీరు
- అంగన్‌వాడీలోకి నీరు చేరడంతో మూసివేత
- పాఠశాలకు వెళ్లెందుకు జంకుతున్న విద్యార్థులు
- శాశ్వత పరిష్కారం అధికారులు చూపడం లేదంటున్నస్థానికులు
- వాన కాలంలో తప్పని అవస్థలు - జిల్లా కలెక్టర్ స్పందించాలంటున్న స్థానికులు





**కోనరావుపేట,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం విద్యారంగాన్ని పెద్దపీట వేస్తూ కోట్లలో నిధులను మంజూరు చేస్తుంది. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఎలాంటి రాజీ పడకుండా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతల కల్పనకు శ్రీకారం చుట్టింది. 'మన ఊరు–మన బడి' అనే కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలు కల్పించేందుకు నిధులను కేటాయించింది. దీంతో విద్యార్థుల సంఖ్య ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పలు అభివృద్ధి పనులు చేయిస్తున్నారు. కానీ విద్యార్థులు తక్కువగా ఉన్న పాఠశాలలో సమస్యలు తాండవిస్తున్నప్పటికి పట్టించుకునే వారే కరువయ్యారు. అందులో భాగంగా కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోకి వదర నీరు వచ్చి చేరింది. బుధవారం పాఠశాలకు ఉపాధ్యాయులు వచ్చే సరికి వరద నీరు మోకాలి వరకు వచ్చి చేరాయి. దీంతో విద్యార్థులను పాఠశాలకు పంపేందుకు తల్లిదండ్రులు జంకుతున్నారు. పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు, 35 విద్యార్థులు 1వ తరగతి నుంచి 5వ తరగతి విద్యాభాస్యం చేస్తున్నారు. ప్రతి వానకాలంలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఈ వరద నీటి తిప్పలు తప్పడం లేదు. పలుమార్లు స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు అధికారుల దృష్టికి తీసుకవచ్చినప్పటికి, తాత్కాలికంగా నీటిని తరలించి చేతులు దులుపుకుంటున్నారు. శాశ్వత పరిష్కారం చూపాలని కోరినప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే అంగన్‌వాడీ కేంద్రం సైతం మూసి వేయగా, పాఠశాలకు ముగ్గురు విద్యార్థులు వచ్చారు. మరుగుదొడ్లలోకి వెళ్లెందుకు వరద నీరు వచ్చి చేరడంతో విద్యార్థులు ఇబ్బందులు తప్పడం లేదు. తరగతి గదుల వద్దకు కూడా నీరు ఉండడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. వరద నీరు పాఠశాలలోకి రావడంతో విష పురుగులు వచ్చే ప్రమాదం ఉందనీ, విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు వదర నీళ్లలోంచి వెళ్లి చదువుకునే పరిస్థితి నెలకొంది. నీళ్లలో చదువులు ఎలా విద్యార్థులు నేర్చుకుంటారని ప్రశ్నిస్తున్నారు. పలుమార్లు ఎంఈవో, ఎంపీడీవో దృష్టికి తీసుకవచ్చిన వరద నీరు రాకుండా ఎలాంటి చర్యలు చేపట్టలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పాఠశాలలోకి వరద నీరు రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని స్థానికులు కోరుతున్నారు.

## గిరిజన తండాల

# అభివృద్ధి కోసం రూ.9కోట్ల 80లక్షలు

- రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



**పెగడపల్లి - ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో గిరిజన తండాల అభివృద్ధి కోసం రూ.9 కోట్ల 80 లక్షలు నిధులు మంజూరైనట్లు సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. పెగడపల్లి మండలం కీచులాటపల్లి నుండి ధర్మారం మండలం పత్తిపాక తండా వరకు రూ.2కోట్లు, పెగడపల్లి నుండి ఏడుమోటలపల్లి తండా వరకు రూ.2కోట్లు, ధర్మపురి మండలం దోనూరు నుండి బోదెర నక్కల చెరువు గూడెం వరకు రూ. 25 లక్షలు, దోనూర్ నుండి దుబ్బల గూడెం వరకు రూ. 2కోట్ల 20 లక్షలు, తీగల ధర్మారం నుండి పెరుమాండ్ల గూడెం వరకు రూ.40 లక్షలు, పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం నర్సింగాపూర్ గ్రామం నుండి లంబాడి తండా వరకు రూ. 20లక్షలు, కొత్తూరు గ్రామం నుండి కొత్తూరు తండా వరకు రూ.20 లక్షలు, బంజేరుపల్లి నుండి చిన్న తండా వరకు రూ.15 లక్షలు, నాయకంపల్లి నుండి నాయకంపల్లి తండా వరకు రూ.25 లక్షలు, కొత్తపెల్లి గ్రామం నుండి నాయకం తండా వరకు రూ.15 లక్షలు బిటీ రోడ్ల నిర్మాణానికి గిరిజన శాఖ నుండి ప్రత్యేక నిధులు మంజూరైనట్లు మంత్రి ప్రభాత వార్తతో తెలిపారు.

# ఓటరు నమోదును వేగవంతం చేయాలి

- ఆదనపు కలెక్టర్ దివాకర్



**పెగడపల్లి - ప్రభాతవార్త :** ఓటరు నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జగిత్యాల ఆదనపు కలెక్టర్ దివాకర్ అధికారులకు సూచించారు. పెగడపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఓటరు నమోదు, తప్పుల సవరణ ధరఖాస్తుల పరిశీలనను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఫామ్–6, ఫామ్–7,ఫామ్–8 ధరఖాస్తులను త్వరగా పరిశీలించి ఓటరు నమోదును వేగవంతం చేయాలన్నారు. ఓటరు నమోదును పకడ్బందిగా నిర్వహించాలన్నారు. ఓటరు లిస్టులో మృతి చెందిన వారి పేర్లను తొలగించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటు నమోదు చేసుకునేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఓటరు లిస్టులో చేర్పులు, మార్పులుంటే తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎంఏ పారూఖ్, ధర్మపురి తహసీల్దార్ కృష్ణ చైతన్య, నయాబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐలు శ్రీనివాస్, అనీల్, రెవిన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది

- రామగుండం సిపి రెమా రాజేశ్వరీ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితోపాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణా యుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీసు శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ అన్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగంలో కానిస్టేబుల్స్‌గా పని చేస్తూ హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతులు పొందిన 29 మంది సిబ్బందిని సిపి రెమా రాజేశ్వరీ వారి కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పని చేసి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతీ ఒక్కరూ తమవంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, సమయం దొరికినప్పుడల్లా యోగా, వాకింగ్, రన్నింగ్ చేస్తూ ఉండాలని, ప్రతీ ఒక్కరూ ఆరోగ్య పరిరక్షణ గురించి పాటు పడాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటామని, మానసికంగా, శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతీ ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ డిసిపిరియాజ్ హుల్ హక్, ఎఆర్ ఎసిపి మల్లికార్జున్, ఆర్ఐలు దామోదర్, విష్ణు ప్రసాద్, రామగుండం కమీషనరేట్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం పాల్గొన్నారు.

